**విలేకరులు కావలెను**

**మనవార్త దినపత్రిక లో పనిచేయుటకు విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189

# మనవార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA

EPAPER.MANAVAARTHA.NET

MANA VAARTHA

Telangana | సంపుటి:1, సంచిక:238 | volume: 1, Issue:238 | శనివారం 28 మార్చి 2026 పేజీలు : 8 వెల : 3.00

## పశ్చిమాసియా సంక్షోభంపై కేంద్రం అప్రమత్తం



**న్యూఢిల్లీ:** పశ్చిమాసియాలో కొనసాగుతున్న యుద్ధం ఐదో వారంలోకి ప్రవేశించిన నేపథ్యంలో దేశంలో ఇంధన, నిత్యావసర వస్తువుల సరఫరా అంతరాయం కలగకుండా కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. ఈ నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ రాష్ట్రాల ముఖ్యమంత్రులతో వర్చువల్ సమావేశం నిర్వహించారు. ప్రస్తుత భౌగోళిక రాజకీయ అనిశ్చితి పరిస్థితుల్లో దేశీయ ఇంధన భద్రతను కాపాడటమే ప్రధాన లక్ష్యంగా ఈ సమావేశం జరిగింది. నిత్యావసర వస్తువుల సరఫరాలో ఎలాంటి విఘాతం లేకుండా రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ప్రధాని సూచించారు. ప్రజల అవసరాలను తీర్చడంలో కేంద్రం, రాష్ట్రాలు కలిసి 'టీమ్ ఇండియా'గా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సంక్షోభం దీర్ఘకాలం కొనసాగే అవకాశం ఉందని ప్రధాని హెచ్చరించారు. కొవిడ్-19 సమయంలో మాదిరిగా కేంద్ర, రాష్ట్రాల మధ్య సమన్వయం అత్యవసరమని పేర్కొన్నారు. రాష్ట్రాల నుంచి వచ్చే సూచనల ఆధారంగా తదుపరి చర్యలు తీసుకుంటామని కేంద్రం వెల్లడించింది. ఎన్నికల నియమావళి అమలులో ఉన్న తమిళనాడు, బంగాల్, అసోం, కేరళ, పుదుచ్చేరిలో సీఎంల స్థానంలో చీఫ్ సెక్రటరీలు సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశానికి రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, హోం మంత్రి అమిత్ షా హాజరయ్యారు. అలాగే పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు కూడా పాల్గొన్నారు. అంతకుముందు ఈ అంశంపై కేంద్రం అఖిలపక్ష సమావేశం నిర్వహించి రాజకీయ పార్టీలకు వివరించింది. పార్లమెంటు ఉభయ సభల్లో కూడా ప్రధాని నరేంద్ర మోదీ పరిస్థితిపై ప్రకటన చేశారు. మొత్తంగా దేశంలో సరఫరా వ్యవస్థ సజావుగా కొనసాగేందుకు కేంద్రం, రాష్ట్రాలు కలిసి చర్యలు చేపడుతున్నాయి. సంక్షోభ పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనే దిశగా ప్రభుత్వం కట్టుదిట్టమైన ప్రణాళికలు రూపొందిస్తోంది.

## హోర్ముజ్ నుంచి భారత్‌కు ఎల్పీజీ సరఫరా..




**అహ్మదాబాద్:** దేశంలో గ్యాస్ సంక్షోభం నేపథ్యంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఇరాన్ యుద్ధ పరిస్థితుల కారణంగా హోర్ముజ్ జలసంధి వద్ద చిక్కుకుపోయిన ఎల్పీజీ నౌక 'జగ్ వసంత్' భారత్‌కు చేరుకోవడంతో గ్యాస్ సరఫరాకు ఊరట లభించింది. 23 రోజుల పాటు నిలిచిపోయిన ఈ నౌక, ఇరాన్‌తో జరిగిన దౌత్య చర్చల అనంతరం జలసంధిని దాటి గుజరాత్‌లోని పోర్టుకు చేరుకుంది. సుమారు 47,600 మెట్రిక్ టన్నుల ఎల్పీజీతో వచ్చిన ఈ ట్యాంకర్ దేశీయ అవసరాలకు కీలకంగా మారనుంది. ప్రస్తుత గ్యాస్ కొరత పరిస్థితుల్లో ఈ సరఫరా వినియోగదారులకు ఉపశమనం కలిగించే అవకాశముందని అధికారులు పేర్కొంటున్నారు. ముఖ్యంగా వాణిజ్య, గృహ వినియోగ రంగాలకు ఇది తోడ్పడనుంది. ఇదిలా ఉండగా, 45,000 మెట్రిక్ టన్నుల ఎల్పీజీని రవాణా చేస్తున్న 'పైన్ గ్యాస్' అనే మరో ట్యాంకర్ త్వరలో న్యూ మంగళూరు పోర్టుకు చేరుకోనుంది. ఈ రెండు ట్యాంకర్ల ద్వారా మొత్తం 92,000 మెట్రిక్ టన్నుల ఎల్పీజీ దేశానికి అందుబాటులోకి రానుంది. ఇది దేశంలో ఒక రోజు వంటగ్యాస్ వినియోగానికి సమానమని అధికారులు తెలిపారు. ఇటీవల పది రోజుల్లో హోర్ముజ్ జలసంధిని దాటి మరో రెండు పెద్ద ఎల్పీజీ ట్యాంకర్లు కూడా భారత్ చేరుకున్నాయి. మధ్యప్రాచ్య ప్రాంతంలో కొనసాగుతున్న ఉద్రిక్త పరిస్థితుల మధ్య ఈ సరఫరాలు పునరుద్ధరించడం గమనార్హం. అయినప్పటికీ సముద్ర మార్గాల్లో ఇంకా అనిశ్చిత పరిస్థితులు కొనసాగుతున్నాయి. ప్రస్తుతం హోర్ముజ్ జలసంధి వద్ద సుమారు 20 భారత నౌకలు చిక్కుకున్నట్లు షిప్పింగ్ మంత్రిత్వ శాఖ వెల్లడించింది. వీటిలో ఐదు భారీ ఎల్పీజీ ట్యాంకర్లు ఉన్నాయని పేర్కొంది. ఇవి భారత్‌కు చేరుకుంటే అదనంగా 2,30,000 మెట్రిక్ టన్నుల ఎల్పీజీ అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది. ఇంకా ఒక భారీ ఎల్పీజీ ట్యాంకర్ త్వరలో లోడింగ్ పూర్తి చేసి భారత్‌కు బయలుదేరనుందని అధికారులు తెలిపారు. మొత్తం మీద ఈ సరఫరాలు వేగవంతమైతే దేశంలో గ్యాస్ కొరత సమస్య తగ్గే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. కేంద్రం పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు తీసుకుంటోంది.

## కేంద్ర సేవల అధికారులకు రాష్ట్రపతి మార్గదర్శనం



**న్యూఢిల్లీ:** రాష్ట్రపతి ద్రౌపది ముర్ము వద్ద కేంద్ర విద్యుత్ ఇంజినీరింగ్ సేవలు, భారత ఆర్థిక సేవల అధికారుల బృందం రాష్ట్రపతి భవన్‌లో సమావేశమైంది. ఈ సందర్భంగా అధికారులతో ఆమె పరస్పరం చర్చలు జరిపి, దేశాభివృద్ధిలో వారి పాత్రపై స్పష్టమైన దిశానిర్దేశం ఇచ్చారు. అధికారుల సేవలు దేశ నిర్మాణంలో కీలకమని ఆమె పేర్కొన్నారు. దేశంలో విధానాల రూపకల్పనలో ఈ సేవల అధికారుల పాత్ర అత్యంత ప్రాధాన్యత కలిగినదని రాష్ట్రపతి అన్నారు. సమాజంలోని అన్ని వర్గాలకు సమాన అవకాశాలు కల్పించే విధానాలను రూపొందించడం అవసరమని ఆమె సూచించారు. సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా ఉండేలా చర్యలు చేపట్టాలని సూచించారు. స్థిరమైన అభివృద్ధి సాధనలో సంస్కరణలు కీలకమని రాష్ట్రపతి తెలిపారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా కొత్త విధానాలు తీసుకురావాలని, వాటిని సమర్థవంతంగా అమలు చేయాలని ఆమె పేర్కొన్నారు. ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడం ప్రధాన లక్ష్యంగా ఉండాలని అన్నారు. అధికారులు తమ విధుల్లో ఆసక్తి, కర్తవ్యబద్ధతతో పనిచేయాలని రాష్ట్రపతి సూచించారు. ఆవిష్కరణల పట్ల నిబద్ధత కలిగి ఉండి, కొత్త ఆలోచనలను ఆచరణలోకి తీసుకురావాలని సూచించారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థంగా వినియోగించుకోవాలని ఆమె తెలిపారు. నిరంతరంగా నేర్చుకునే తత్వం ప్రతి అధికారిలో ఉండాలని రాష్ట్రపతి పేర్కొన్నారు. కొత్త విషయాలను తెలుసుకుంటూ, నైపుణ్యాలను పెంపొందించుకోవడం ద్వారా సేవల నాణ్యతను మెరుగుపరచవచ్చని అన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా సన్నద్ధం కావాలని సూచించారు. ప్రజల పట్ల బాధ్యతతో, పారదర్శకంగా పనిచేయడం ద్వారా మంచి పాలన అందించవచ్చని రాష్ట్రపతి తెలిపారు. దేశాభివృద్ధిలో తమ వంతు పాత్రను సమర్థవంతంగా నిర్వర్తించాలని అధికారులకు ఆమె పిలుపునిచ్చారు. ప్రజా సంక్షేమమే ముఖ్య లక్ష్యంగా ముందుకు సాగాలని సూచించారు.

## ప్రజలకు ఉపశమనం లేదు...



**న్యూఢిల్లీ:** పశ్చిమాసియాలో యుద్ధం నేపథ్యంలో పెట్రోల్, డీజిల్‌పై కేంద్రం ఎక్సైజ్ సుంకాలను తగ్గించిన నిర్ణయంపై కాంగ్రెస్ పార్టీ తీవ్ర విమర్శలు చేసింది. ఈ నిర్ణయం వల్ల డీలర్లకు, వినియోగదారులకు ఎలాంటి వాస్తవ ఉపశమనం లేదని ఆరోపించింది. కేంద్రం తగ్గించింది ప్రత్యేక అదనపు ఎక్సైజ్ సుంకమేనని, ఇది ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు ప్రభుత్వానికి చెల్లించే పన్ను మాత్రమేనని కాంగ్రెస్ పేర్కొంది. దీనివల్ల సాధారణ ప్రజలకు ప్రత్యక్ష ప్రయోజనం లేదని విమర్శించింది. "ప్రత్యేక, అదనపు" అనే పదాలే ఈ పన్ను స్వభావాన్ని చూపిస్తున్నాయని వ్యాఖ్యానించింది. పశ్చిమాసియాలో ఘర్షణల కారణంగా చమురు మార్కెటింగ్ కంపెనీలు నష్టాలను ఎదుర్కొంటున్నాయని పవన్ ఖేడా తెలిపారు. నెల రోజుల తర్వాత సుంకాన్ని తగ్గించడం ద్వారా కేంద్రం ఆ కంపెనీలపై ఉన్న భారాన్ని కొంత మేర తగ్గించిందని అన్నారు. అయితే దీన్ని ప్రజల కోసం తీసుకున్న చర్యగా చూపించడం సరికాదని విమర్శించారు. ఇక మరోవైపు జైరాం రమేశ్ కూడా కేంద్రంపై విమర్శలు గుప్పించారు. ముడి చమురు, ఎల్‌పీజీ, సహజ వాయువు దిగుమతులపై భారత్ అధికంగా ఆధారపడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. గత దశాబ్దంలో ముడి చమురు దిగుమతులపై ఆధారపడటం 84 శాతం నుంచి 90 శాతానికి పెరిగిందని పేర్కొన్నారు. అలాగే ఎల్‌పీజీ దిగుమతులపై ఆధారపడటం 46 శాతం నుంచి 62 శాతానికి పెరిగిందని ఆరోపించారు. ఆత్మనిర్భరత అనే లక్ష్యానికి విరుద్ధంగా ఈ పరిస్థితి ఉందని విమర్శించారు. సహజ వాయువు విషయంలో పరిస్థితి మరింత క్లిష్టంగా ఉందని వ్యాఖ్యానించారు. మరోవైపు కేంద్రం తీసుకున్న నిర్ణయం ప్రకారం పెట్రోల్‌పై అదనపు ఎక్సైజ్ సుంకాన్ని లీటరుకు రూ.13 నుంచి రూ.3కు తగ్గించగా, డీజిల్‌పై ఉన్న రూ.10 సుంకాన్ని పూర్తిగా తొలగించింది. ఈ నిర్ణయం తక్షణమే అమల్లోకి వచ్చినప్పటికీ, దీని ప్రభావంపై రాజకీయ వర్గాల్లో చర్చ కొనసాగుతోంది.

## నోయిడా అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభానికి సిద్ధం



**నోయిడా:** ఢిల్లీ ఎన్‌సీఆర్ ప్రాంతానికి మరో అంతర్జాతీయ విమానాశ్రయం అందుబాటులోకి రానుండటంతో రేపటి రోజు ప్రత్యేకంగా నిలవనుంది. నోయిడా అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవానికి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈ విమానాశ్రయం ప్రాంతీయ అభివృద్ధికి కీలకంగా మారనుందని అధికారులు భావిస్తున్నారు. ఈ ప్రతిష్టాత్మక విమానాశ్రయాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రేపు ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమంలో ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ కూడా పాల్గొననున్నారు. ఈ ప్రారంభోత్సవం దేశ వ్యాప్తంగా ప్రాధాన్యత సంతరించుకుంది. ఢిల్లీ-ఎన్‌సీఆర్ ప్రాంతంలో పెరుగుతున్న ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఈ విమానాశ్రయం నిర్మాణం చేపట్టారు. రెండో అంతర్జాతీయ విమానాశ్రయం అందుబాటులోకి రావడం వల్ల రవాణా సౌకర్యాలు మరింత మెరుగుపడనున్నాయి. వ్యాపార, పర్యాటక రంగాలకు ఇది బలాన్నిస్తుందని భావిస్తున్నారు. జేవార్ ప్రాంతంలో నిర్మించిన ఈ విమానాశ్రయం అత్యాధునిక సదుపాయాలతో రూపొందించబడింది. ప్రయాణికులకు సౌకర్యవంతమైన సేవలు అందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. భద్రతా ప్రమాణాలు కూడా ఉన్నత స్థాయిలో అమలు చేశారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు కింజరాపు ఆనందం వ్యక్తం చేశారు. ఢిల్లీ-ఎన్‌సీఆర్ ప్రాంతానికి రెండో అంతర్జాతీయ విమానాశ్రయం అందుబాటులోకి రావడం గొప్ప విషయం అని అన్నారు. ఉత్తరప్రదేశ్ ప్రజలకు అభినందనలు తెలిపారు. రేపు జరిగే ప్రారంభోత్సవానికి భారీ స్థాయిలో ఏర్పాట్లు చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ విమానాశ్రయం ప్రారంభంతో ప్రాంతీయ అభివృద్ధికి కొత్త దిశ లభిస్తుందని, భవిష్యత్తులో మరిన్ని అవకాశాలు తెరుచుకుంటాయని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## అరుణాచల్‌లో సైన్యం భారీ యుద్ధాభ్యాసం



**అరుణాచల్ ప్రదేశ్:** భారత సైన్యం ఆధ్వర్యంలో అరుణాచల్ ప్రదేశ్‌లో 'పూర్వి గర్జన్' పేరుతో వారంరోజుల పాటు నిర్వహించిన భారీ యుద్ధాభ్యాసం విజయవంతంగా పూర్తైంది. స్పియర్ కార్ప్స్‌కు చెందిన స్పియర్ గన్నర్లు ఈ వ్యాయామాన్ని సమర్థవంతంగా నిర్వహించారు. ఈ అభ్యాసం ద్వారా సైన్యం తన యుద్ధ సామర్థ్యాలను మరింత పదును పెట్టుకుంది. ఈ యుద్ధాభ్యాసంలో విమాన యాన వనరులు, దూర నియంత్రిత వైమానిక వ్యవస్థలు, ప్రత్యర్థి డ్రోన్లను ఎదుర్కొనే సాంకేతికతలను సమన్వయం చేశారు. అలాగే స్వదేశీంగా అభివృద్ధి చేసిన నూతన తరం పరికరాలను ఉపయోగించి సైనిక సామర్థ్యాలను పరీక్షించారు. ఆధునిక యుద్ధ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఈ అభ్యాసాన్ని రూపొందించారు. పర్వత ప్రాంతాల్లో యుద్ధ నైపుణ్యాలను మెరుగుపర్చడం ప్రధాన లక్ష్యంగా నిలిచింది. స్వదేశీ సాంకేతికత వినియోగం ద్వారా 'ఆత్మనిర్భర్ భారత్' లక్ష్యాన్ని సాకారం చేయడంలో ఈ అభ్యాసం ఒక ముఖ్యమైన అడుగుగా నిలిచింది. దేశీయంగా తయారైన పరికరాల సామర్థ్యాన్ని పరీక్షించడం ద్వారా వాటి వినియోగాన్ని మరింత విస్తరించే అవకాశం కలిగింది. ఈ యుద్ధాభ్యాసం ద్వారా భారత సైన్యం తన సమగ్ర యుద్ధ సిద్ధతను మరోసారి చాటుకుంది. దేశ భద్రతకు కట్టుబడి, ఆధునిక సాంకేతికతలను అనుసంధానిస్తూ ముందుకు సాగుతున్నట్లు స్పష్టం చేసింది.

## గ్రామ పంచాయితీ గడ్డ మీది తండాలో ఘనంగా శ్రీరామ నవమి వేడుకలు



**నిజామాబాద్ జిల్లా సిరికొండ మండలం(మన వార్త)మార్చ్ 27** గ్రామ పంచాయితీ గడ్డమీద తండాలో శ్రీరామ నవమి వేడుకలు ఎంతో భక్తి, శ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టించారు. ఈ కార్యక్రమంలో గురు స్వామి జి ప్రకాష్, సాములు సంపత్, శివ, బి. రవి, అనిల్, ఏ. శ్రీను, మహేష్, లక్ష్మణ్ స్వామి, సర్పంచ్ రామ్ సింగ్, బాల్ కిషన్ నాయక్ (గిరిజన జన సమితి ప్రెసిడెంట్, నిజామాబాద్) తదితర ప్రముఖులు పాల్గొన్నారు. అలాగే ఉమ్మడి గ్రామపంచాయితీ కొండాపూర్‌కు చెందిన సాములు కూడా ఈ వేడుకల్లో పాల్గొని కార్యక్రమాన్ని మరింత విశిష్టంగా తీర్చిదిద్దారు. భజనలు, పూజలు, ప్రసాదాల పంపిణీతో వేడుకలు సాంప్రదాయబద్ధంగా కొనసాగి గ్రామ ప్రజలలో ఐక్యత, భక్తి భావాలను పెంపొందించాయి.

## కన్యకాపరమేశ్వరి దేవాలయంలో సీత రాముల కళ్యాణం....

**-కళ్యాణంలో పాల్గొన్న 150 దంపతుల జంటలు...**

**-ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అన్నదానం...**





**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతిసారి మార్చి 27** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని స్థానిక తాగూర్ రోడ్డులో గల ఆర్యవైశ్య శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయ కమిటీ సబ్బుల అధ్వర్యంలో శుక్రవారం రోజు అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణ మహోదీత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ దశావతారంలో ఎడవ అవతారం రావణ సంహరనార్థమై శ్రీరాముడు వసంత రుతువులో చైత్ర శుద్ధ నవమి శుక్రవారం రోజున పునర్వాసు నక్షత్రంలో కర్ణాటక లగ్గంలో మధ్యాహ్నం 12:00 గంటలకు జన్మించారన్నారు. ఆయన జన్మదినాన్ని పురస్కరించు కొని పెద్దపెద్ద తాటాకు పందిళ్ళు వేసి సీతారాముల కళ్యాణం చేస్తారు. ఆయనకు అరటి పండ్లు అంటే అత్యంత ప్రీతికరం. అయనను కొలిచేటప్పుడు తప్పనిసరిగా అరటి పండ్లు సమర్పించ వలెను. రాములోరి కళ్యాణం ఆయనకు వడపప్పు పానకం నైవేద్యాలు చేసి అందరికీ పంచి పెడతారు. అలాగే ఈ కళ్యాణ ఉత్సవాలలో భాగంగా అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా నేడు వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ఆలయ కమిటీ సభ్యులచే నిర్వహించిన కళ్యాణ మహోత్సవంలో సుమారు 150 మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొన్నారు. 1500 మందికి పైగా అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించి నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు కూరెళ్ళ జనార్ధన్ గుప్తా , గౌరవాధ్యక్షులు చందా ఈశ్వరయ్య గుప్తా , ఆలయ కమిటీ సభ్యులు జూలూరు అశోక్ , కిరణ్ , కృష్ణ మూర్తి , మంచి కంటి వెంకటేశం , బాదం ప్రకాష్ , జూలకంటి నారాయణ, పెద్ద ధనుంజయ , తొడుపునూరి సత్యనారాయణ , జిల్లా వెంకటరమణ , పబ్బతి సురేందర్ , చింతల వెంకటేశం , ప్రొద్దుటూరి ఉదయ్ కుమార్ , రాజశేఖర్ , బెలిదె ఆనంద్ , గణేష్ , జూలూరు కిరణ్, ఇమ్మిడి నరేందర్ , ప్రొద్దుటూరు నాగేందర్ , గాదె కృష్ణ , నంగునూరి సందీప్ , బెలిదె ప్రవీణ్ , రైస్ మిల్లర్ అసోసియేషన్ రాష్ట్ర సెక్రెటరీ పసుపునూరి నాగభూషణం , పసుపునూరి మనోహర్ మరియు భక్తులు పాల్గొని స్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని వీక్షించి ఆనంద పరవశులైనారు.

## కేసుల పరిష్కారానికి లోక్ అదాలత్ సువర్ణావకాశం

**- ఎస్ఐ కె వినయ్ కుమార్...**



**జహీరాబాద్, మార్చి 27 (మన వార్త):** ఎంతటి మొండి కేసులనైనా సామరస్యంగా పరిష్కరించుకుని కేసుల నుండి విముక్తి పొందడానికి లోక్ అదాలత్ సువర్ణావకాశం అని జహీరాబాద్ పట్టణ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కె వినయ్ కుమార్ మీడియాకు విడుదల చేసిన పత్రిక ప్రకటనలో తెలిపారు. న్యాయ సేవా అధికార సంస్థ ఆదేశాల మేరకు మార్చి 28 ఉదయం 10 గంటలకు జహీరాబాద్ కోర్టు సముదాయంలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించబడుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాజీపడదగ్గ అన్ని క్రిమినల్ కేసులు, సివిల్ వివాదాలు, పెండింగ్ లో ఉన్న డ్రంక్ అండ్ డ్రైవింగ్, అదే విధంగా ఈ పెట్టీ కేసులు పరిష్కరించుకోవడానికి లోక్ అదాలత్ మంచి పరిణామమని సూచించారు. లోక్ అదాలత్ ద్వారా కేసులను పరిష్కరించుకోవడం తో వివాదాలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని హితవు పలికారు. సంబంధిత కేసులలో ఉన్న కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, నిర్ణీత సమయానికి కోర్టుకు హాజరుకావాలని ఎస్ఐ విజ్ఞప్తి చేశారు.

## కుక్కదాడిలో గాయపడిన బాలుని పరామర్శించిన ఎమ్మెల్యే...



**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి మార్చి 27** నిన్నటి రోజున భువనగిరి పట్టణంలో వీధి కుక్కల దాడిలో తీవ్రంగా గాయపడి కన్ను కోల్పోయిన మూడేళ్ల బాలుడు ప్రియాన్ష్ ని శుక్రవారం రోజు హైదరాబాద్‌లోని ఎల్వీ ప్రసాద్ ఆసుపత్రిలో పరమర్శించిన భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి. ఆ బాలుడికి ఆపరేషన్ జరిగింది , ప్రస్తుతం అతను క్షేమంగా ఉన్నాడు. కొద్ది రోజుల తర్వాత వైద్యులు కృత్రిమ కన్ను అమరుస్తారు..కానీ అతనికి కుడి కంటి చూపు తిరిగి రాకపోవచ్చు అని వైద్యులు తెలిపారన్నారు. ఇది చాల భాదాకరమైన సంఘటన అని అన్నారు. కుక్కల బెడదపై అసెంబ్లీ లో కూడా చర్చించడం జరిగిందన్నారు.ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పరిష్కారం చూపుతామని, వీధి కుక్కలకు స్టెరిలైజేషన్ చే పట్టేందుకు చర్యలు చేపడతామని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలుడి తల్లిదండ్రులతో పాటు కుటుంబ సభ్యులు ఉన్నారు.

## ఆలేరును అన్ని రంగాల్లో అగ్రగామిగా తీర్చి దిద్దుతా...




**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి మార్చి 27** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పురపాలక సంఘం కార్యాలయంలో నిర్వహించిన సర్వ సభ్య సమావేశంలో ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా 2026-2027వ ఆర్థిక సంవత్సరం యొక్క బడ్జెట్ ప్రత్యేక సమావేశనికి సంబంధించిన అంశాలను ఇందులో చర్చించిచడం జరిగింది. ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య మాట్లాడుతూ పట్టణ అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించాం. రోడ్లు , డ్రైనేజీ , స్ట్రీట్ లైట్స్ వంటి ప్రాథమిక సదుపాయాల మెరుగుదలకు ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించాం. స్వచ్ఛత పై ప్రత్యేకంగా దృష్టి సారిస్తూ , ప్రతి వార్డు పరి శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించాం. తాగునీటి సమస్యలు ఎక్కడైనా ఉంటే వెంటనే పరిష్కరించాలని సూచించడం జరిగింది. మన పట్టణ అభివృద్ధి కోసం అందరం కలిసి పనిచేయాలి. ప్రజల సమస్యలు వెంటనే పరిష్కరించడం మన బాధ్యతన్నారు. ప్రతి వార్డులో ప్రాథమిక సదుపాయాలు మెరుగుపరచడం ద్వారా ప్రజలకు మంచి జీవన ప్రమాణాలు కల్పించాలని అన్నారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా అధికారులు కృషి చేయాలన్నారు. ప్రజలకు అందుతున్న సేవలను మరింత వేగంగా , పార దర్శకంగా అందించాలనే విషయం పై చర్చించాం. ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి లబ్ధిదారునికి చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించాం. పన్నులు , ఆదాయ వనరుల పెంపు ద్వారా మున్సిపాలిటీ ఆర్థిక స్థితి బలపడేలా కృషి చేయాలని సూచించాం. ప్రజల సమస్యలను వినేందుకు వార్డు స్థాయిలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించడం జరిగిందని ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఆయిలయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మున్సిపల్ చైర్మన్ , వైస్ చైర్మన్ , వార్డు సభ్యులు , కమిషనర్ , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆర్వో వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవం



**మన వార్త ప్రతినిధి / గంభీరావుపేట మార్చి 25** రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వి. విజయ లక్ష్మి అధ్యక్షతన సీస్సార్ వలగ్రో బయోసైన్సస్ ప్రైవేట్ లిమిటెడ్ హైదరాబాద్ కంపెనీ వారు ప్రధానం చేసిన 2.5 లక్షల విలువ కలిగి 4000 లీటర్ల తాగు నీటిని శుద్ధి చేసి నిల్వ ఉంచే సామర్థ్యం గల ఆర్వో వాటర్ ప్లాంట్ ని వలగ్రో కంపెనీకి చెందిన రెగ్యులటరీ మేనేజర్ రావణవేణి ప్రసాద్ బాబు, ఫీల్డ్ డెవలప్మెంట్ మేనేజర్ డి. అవినాష్ పటేల్, లీగల్ అఫైర్స్ శామ్ శంకర్ జీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ గారు మాట్లాడుతూ కేజీ నుండి పీజీ చదివే విద్యార్థులకు కనీస అవసరమైన మంచినీటిని అందించడం కొరకు ఇంతకు ముందు కళాశాలలో కామర్స్ అధ్యాపకురాలుగా పని చేసిన డి.భాగ్యమ్మ వారు చొరువ తీసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కంపెనీ వారికి కళాశాల తరుపున ప్రత్యేకమైన ధన్యవాదములు తెలియజేశారు.అలాగే ప్రసాద్ మాట్లాడుతూ మారుమూల ప్రాంతమైన గంభీరావుపేట డిగ్రీ కళాశాల విద్యార్థుల కొరకు ఆర్వో వాటర్ ప్లాంట్ ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు. అలాగే ఈ కంపెనీ వారు వ్యవసాయం చేసే రైతులకు,అనేక విద్యసంస్థలకు అవసరమైన వసతులకు సంబంధించిన పరికరాలను అందించిదన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మరియు అధ్యాపక &అధ్యాపకేతర బృందం అతిధులను సత్కరించడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో కళాశాల Iqac ఐ క్యు ఎక్ కోఆర్డినేటర్ డాక్టర్ వై ఆంజనేయులు, ఎన్ఎస్ఎస్ పిఓ పాక ధర్మపురి, ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కన్వీనర్ వి.వాణి మేడం , డాక్టర్ ఆది విష్ణు,ఏ.మనోహర్, బి.శ్రీనివాస్,సుచరణ్, మహేష్,కృష్ణ ప్రసాద్, జగన్నాదం,దీపిక, భార్గవి,రవీందర్,రమ్య, శంకర్,సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ తదితర అధ్యాపక అధ్యాపకేతర బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## బెజ్జంకి లక్ష్మీనరసింహస్వామి జాతరకు మంత్రి పొన్నం ప్రభాకర్‌కు ఆహ్వానం



**బెజ్జంకి, మార్చి 27( మనవార్త ప్రతినిధి )**సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం వార్షిక జాతర మహోత్సవాల సందర్భంగా రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వాన పత్రికను అందజేశారు.శుక్రవారం ఆలయ దేవస్థాన చైర్మన్ జెల్ల ప్రభాకర్, కమిటీ సభ్యులు కలిసి మంత్రిని కలిసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మార్చి 25 నుండి ఏప్రిల్ 9 వరకు జరగనున్న బెజ్జంకి లక్ష్మీనరసింహస్వామి జాతరకు హాజరుకావాలని కోరారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు రావుల నరసయ్య, నారాయణరెడ్డి, డి.వి. రావు తదితరులు పాల్గొన్నారు.

## గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలో డొమెస్టిక్ సిలిండర్ల అక్రమ వినియోగం

**-చర్యలకు ప్రజల డిమాండ్...**



**గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మార్చ్ 27 మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో వాణిజ్య అవసరాల కోసం గృహ వినియోగ (డొమెస్టిక్) గ్యాస్ సిలిండర్లను యథేచ్ఛగా వినియోగిస్తున్నట్లు స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నిబంధనల ప్రకారం హోటళ్లు, టిఫిన్ సెంటర్లు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు కమర్షియల్ సిలిండర్లను మాత్రమే వాడాల్సి ఉండగా, అధిక లాభాల కోసం చాలా మంది యజమానులు డొమెస్టిక్ సిలిండర్లను వాడుతున్నారు. నిత్యావసరంగా ఉండాల్సిన గృహ వినియోగ సిలిండర్లను హోటళ్లలో వాడటం వల్ల సామాన్య ప్రజలకు గ్యాస్ కొరత ఏర్పడుతోంది. బుక్ చేసుకున్న సకాలంలో సిలిండర్లు అందక గృహిణులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పట్టణంలో ఇన్ని అక్రమాలు జరుగుతున్నా, సంబంధిత అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. పౌరసరఫరాల శాఖ అధికారులు, సంబంధిత అధికారులు వెంటనే స్పందించి మున్సిపల్ పరిధిలోని హోటళ్లు, టిఫిన్ సెంటర్లలో తనిఖీలు నిర్వహించాలని ప్రజలు కోరుతున్నారు. నిబంధనలు ఉల్లంఘించి డొమెస్టిక్ సిలిండర్లు వాడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, సామాన్యులకు గ్యాస్ కొరత లేకుండా చూడాలని డిమాండ్ చేస్తున్నారు.

## గుగ్గిళ్లలో గ్రామంలో కొండచిలువ కలకలం



**బెజ్జంకి,మార్చి 27(ప్రజావాణి)**సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని గుగ్గిళ్ల గ్రామంలో కొండ చిలువ కలకలం రేపింది.గ్రామంలోని పాత చెక్ డ్యాం వద్ద సుమారు 5 అడుగులకు పైగా కొండచిలువ స్థానిక రైతుకు శుక్రవారం కనిపించింది.నిత్యం పంట పొలాలకు రైతులు వెళ్ళే దారిలో కొండచిలువ సంచారంతో స్థానిక రైతులు భయాందోనలకు గురవుతున్నారు. గతంలో కూడా గ్రామంలో సంచరించాయని గ్రామస్తుల వినికిడి, ఈ ఒక్క కొండచిలువ కాకుండా మరిన్ని కొండచిలువలు కుడా చెక్ డ్యాం ఆవరణలో ఉండే అవకాశం ఉందని రైతులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.సంబంధిత అధికారులు స్పందించి చెక్ డ్యాం పరిసర ప్రాంతంలో తనిఖీలు చేపట్టాలని స్థానిక రైతులు కోరారు.

## కమనీయం రమణీయం రాములోరి కళ్యాణం

**శ్రీ సీతారాముల స్వామి కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవం**



**ఎల్లారెడ్డిపేట మార్చి 27: మన (వార్తా ప్రతినిధి)**రాచర్ల తిమ్మాపూర్ లో నీసీతా రామాంజనేయ స్వామి ఆలయంలోకళ్యాణ మహోత్సవం శుక్రవారం నిర్వహించగా స్వామివారికి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఎదుర్కోలు నిర్వహించారు. మధ్యాహ్నం అభిజిత్ ముహూర్తంలో శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవస్థానంలో కళ్యాణ మహోత్సవాన్ని బుగ్గ కృష్ణమూర్తి శ్రీనివాస్ శర్మ ఆధ్వర్యంలో నేత్రపర్వంగా జరిపించారు. స్వామి వారికి ముత్యాల తలంబ్రాలు పోసి వేదమంత్రోచ్చారణ మధ్య కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు అయ్యారు. ప్రతి ఏటా నిర్వహించే ఈ కళ్యాణ మహోత్సవాన్ని గ్రామ ప్రజల సహకారంతో అత్యంత వైభవపీతంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ అంది సుభాష్ ఉపసర్పంచ్ దేవేందర్ ఆలయ కమిటీ చైర్మన్ దినేష్ రామాలయ విగ్రహ దాత పబ్బ విశ్వనాథంమాజీ సర్పంచ్ నారాయణ గౌడ్, కిషన్ రావు బుర్ర ఉపేందర్ ఆలే శంకరయ్య కొండ శ్రీనివాస్ గౌడ్ రాజేశం గుప్తాదేవాలయ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొనగా మహిళలు ఒడి బియ్యం పోసి మొక్కులు చెల్లించుకున్నారు గ్రామ సర్పంచ్ సుభాష్ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. చిట్కారి దినేష్, అల్లే శంకర్, కొండ నారాయణ గౌడ్, దండు శ్రీనివాస్, కొలకాని శేఖర్, ఉపేందర్, శ్రీనివాస్, దేవయ్య, హనుమంత రావు, కిషన్ రావ్, పా బ్బా విశ్వనాథం, అనిల్, దేవేందర్, ఇట్టి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు

## శ్రీరామనవమి సందర్భంగా శ్రీ ఆంజనేయస్వామి విగ్రహాలకు చందనంతో ఆలంకరణ



**ఎల్లారెడ్డిపేట మార్చి 27 : (మన వార్తా ప్రతినిధి)**ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని 13 శ్రీ ఆంజనేయస్వామి విగ్రహాలకు శ్రీరామ నవమి సందర్భాన్ని పురస్కరించుకొని 74 మంది శ్రీ ఆంజనేయస్వామి మాలన దారుల తో కలిసి శ్రీ లక్ష్మీ కేశవ పెరుమళ్ళ ఆలయ చైర్మన్ ఫారి పెల్లి రామ్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం చందనంతో అలంకరణ చేశారు, అనంతరం శ్రీ ఆంజనేయస్వామి మాలనదారులు ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు, చందన అలంకరణ కార్యక్రమంలో బిజెపి పార్టీ నాయకులు పారి పెల్లి సంజీవరెడ్డి బంధారపు గంగారెడ్డి మానుక నాగ రాజు యాదవ్ లు ఉన్నారు

## శ్రీ రామనవమి వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ దంపతులు...

**-పంటలు సమృద్ధిగా పండి..నియోజకవర్గం సుభిక్షంగా ఉండాలి...**

**-ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య...**



**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి మార్చి 27** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గంలోని పలు గ్రామాలలో నిర్వహించిన శ్రీరామనవమి వేడుకల్లో ప్రభుత్వ విప్ , ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య సతిమణి బీర్ల ఫౌండేషన్ చైర్ పర్సన్ బీర్ల అనిత ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా విప్ ఆయిలయ్య మాట్లాడుతూ సీతారాముల కరుణాకటాక్షాలతో రాష్ట్రంలో నియోజకవర్గంలో పంటలు సమృద్ధిగా పండి ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని స్వామివారిని వేడుకున్నారు. కల్యాణ మహోత్సవం అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని వచ్చిన భక్తులకు తన స్వహస్తాలతో అన్న ప్రసాద వితరణ చేశారు. యాదగిరి గుట్ట మండలం సైదాపూర్ , మైలార్ గూడెం , వంగపల్లి , యాదగిరిగుట్ట పట్టణ 5వ వార్డు , 6వ వార్డు , శ్రీరామ్ నగర్ లలో అలాగే తుర్కపల్లి మండల కేంద్రంలోని శ్రీ సీతా రామాంజనేయ స్వామి ఆలయం , రాముల గుట్ట పైన శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవ వేడుకల్లో పాల్గొని స్వామి అమ్మవార్లను దర్శించుకుని వడి బియ్యం ను సమర్పించుకున్నీ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలు ఆలయాల చైర్మన్లు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కొండగట్టు లో ఘనంగా శ్రీ రాముని కళ్యాణం



**కొండగట్టు, మార్చ్ 27(మన వార్త ప్రతినిధి)**కొండగట్టు ఆంజనేయ స్వామి క్షేత్రంలో శ్రీరాముని కళ్యాణం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. ప్రత్యేక పూజలు, వేద మంత్రోచ్చారణల మధ్య సీతారాముల కళ్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. పూజారులు సంప్రదాయబద్ధంగా కళ్యాణ కార్యక్రమాన్ని నిర్వహించగా, వేలాదిగా తరలివచ్చిన భక్తులు స్వామివారి దివ్య కల్యాణాన్ని తిలకించి పులకించిపోయారు. ఈ వేడుకలో పాల్గొన్న భక్తులు తమ కోరికలు నెరవేరాలని ప్రార్థించగా, నిర్వాహకులు అన్నదాన కార్యక్రమాలను కూడా ఏర్పాటు చేశారు. పోలీసులు భద్రతా ఏర్పాట్లు కట్టుదిట్టంగా నిర్వహించి, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకున్నారు. మొత్తం గా, కొండగట్టు లో జరిగిన శ్రీరామ కళ్యాణం భక్తి, శ్రద్ధల నడుమ ఘనంగా, శాంతియుతంగా జరిగింది.

## స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించిన మంత్రి, విప్- భీమేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



**వేములవాడ మార్చి 27 (మన వార్త )**శ్రీరామ నవమి సందర్భంగా వేములవాడలో శ్రీ సీతారాముల కల్యాణానికి రాష్ట్ర ప్రభుత్వం తరపున బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ శుక్రవారం పట్టువస్త్రాలు, తలంబ్రాలు సమర్పించారు. అంతకుముందు మంత్రిని ఆలయ అతిథి గృహంలో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేశారు. శ్రీరామ నవమి సందర్భంగా సీతారాముల కల్యాణ వేడుకలు వేములవాడ శ్రీ రాజరాజేశ్వర ఆలయంలో ఆద్వర్యంలో శివార్చన స్టేజీ వద్ద నిర్వహించనుండగా, రాష్ట్ర ప్రభుత్వం తరపున బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అందజేసేందుకు వచ్చి శ్రీ భీమేశ్వర స్వామి ఆలయానికి చేరుకోగా, అర్చకులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ భీమేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి, శ్రీ సీతారాముల కల్యాణానికి పట్టువస్త్రాలు, తలంబ్రాలు సమర్పించారు. మంత్రి, ప్రభుత్వ విప్ నకు ఆలయ అర్చకులు ఆశీర్వచనం అందజేసి, స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, మున్సిపల్ వైస్ చైర్మన్ శేఖర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాకేష్, ఆర్డీవో రాధాబాయి, ఆలయ ఈఓ రమాదేవి, డీఎస్పీ శ్రీనివాసులు, తహసీల్దార్ జయంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామనవమి వేడుకల్లో పాల్గొన్న మైనంపల్లి హనుమంతరావు



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మార్చి 27 మన వార్త :**అల్వాల్ సర్కిల్ పరిధిలో శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని వివిధ కాలనీలలో నిర్వహించిన శ్రీరామ కళ్యాణ మహోత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మెడ్చల్ మల్కాజిగిరి ఇన్‌చార్జ్, ప్రజాదరణ పొందిన నాయకుడు మైనంపల్లి హనుమంతరావు పాల్గొని పూజా కార్యక్రమాల్లో భాగస్వామ్యమయ్యారు. ఈ సందర్భంగా ఆయన అల్వాల్ సర్కిల్ లోని పలు కాలనీలను సందర్శించి, అక్కడ నిర్వహించిన శ్రీరామ కళ్యాణ మహోత్సవాల్లో పాల్గొన్నారు. దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి, శ్రీరాముడి ఆశీస్సులు పొందారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు, కాలనీ వాసులతో ముచ్చటిస్తూ వారి సమస్యలను తెలుసుకున్నారు. భక్తి భావంతో నిర్వహించిన ఈ కార్యక్రమాలు ఆధ్యాత్మిక వాతావరణాన్ని మరింత పరిపుష్టం చేశాయి. మైనంపల్లి హనుమంతరావు మాట్లాడుతూ, శ్రీరామనవమి పండుగ సమాజంలో ఐక్యతను పెంపొందించే పవిత్రమైన సందర్భంగా పేర్కొన్నారు. ప్రతి ఒక్కరి జీవితంలో శాంతి, సౌభాగ్యం, సంతోషం నిండాలని శ్రీరాముడిని ప్రార్థించారు. ఈ పండుగ మనకు ధర్మం, నిజాయితీ, నీతి మార్గంలో నడవాలని గుర్తు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీకి చెందిన సీనియర్ నాయకులు సురేందర్ రెడ్డి, లక్ష్మీకాంత్ రెడ్డి, శ్రీశైలం, లడ్డూ రెడ్డి, సర్వేష్ యాదవ్, నవీన్, కొండల్ రెడ్డి, స్వామి డి, సురేందర్, నాగేశ్వరరావు, సందీప్ రెడ్డి, వెంకటేష్, ఆనంద్, రఘురావు, రమేష్, రాజేందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే పార్టీ కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై వేడుకలను ఘనంగా నిర్వహించారు. మొత్తంగా ఈ శ్రీ రామనవమి వేడుకలు అల్వాల్ సర్కిల్ పరిధిలో భక్తి పరవశంలో కొనసాగి, ప్రజలలో ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించాయి. పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొనడంతో కార్యక్రమం వైభవంగా, విజయవంతంగా ముగిసింది.

## బి.ఆర్.ఎస్. పార్టీ రాఘవేందర్ చెల్లెలి పెళ్లి -హాజరైన మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్



**కల్వకుర్తి. మార్చి 26 మన వార్త ప్రతినిధి** నాగర్ కర్నూల్ జిల్లా వెల్దండ మండలం చౌదర్ పల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు లేట్ దువాసి యాదగిరి వైఫ్ ఆఫ్ కలమ్మ సన్నాఫ్ రాఘవేందర్ చెల్లెలి ఎంగేజ్మెంట్ బిఎన్నార్ ఫంక్షన్ హాల్లో జరిగిన కార్యక్రమానికి హాజరైన కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ హాజరై వధూవరులను నిండు నూరేళ్లు సంతోషంగా ఉండాలనిదీవించడంజరిగింది. ఈకార్యక్రమంలోవెంకటయ్య,రాందాసు, దువాసి జగన్, అంజయ్య, రాంచంద్రయ్య, నర్సింహ ,కొండల్,జంగిలి తదితరులు పాల్గొన్నారు.

## సమృద్ధిగా వర్షాలు పడాలి, పంటలు పండాలి...



**వేములవాడ మార్చి 27 (మన వార్త )**శ్రీ సీతారాముల ఆశీస్సులతో రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు పడాలి, పంటలు పండాలని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆకాంక్షించారు. శ్రీ రామ నవమి సందర్భంగా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం వద్ద ఉన్న శివార్చన స్టేజి వద్ద శ్రీ సీతారాముల కల్యాణానికి రాష్ట్ర ప్రభుత్వం తరపున పట్టువస్త్రాలు, తలంబ్రాలు మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సమర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. శ్రీ సీతారాముల కల్యాణానికి రాష్ట్ర ప్రభుత్వం తరపున పట్టువస్త్రాలు, తలంబ్రాలు సమర్పించామని తెలిపారు. శ్రీ సీతారాముల ఆశీస్సులతో రాష్ట్రంలో వర్షాలు సమృద్ధిగా కురవాలని, పంటలు బాగా పండాలని ఆకాంక్షించారు. ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలన్నారు. వైభవంగా శ్రీ సీతారాముల కల్యాణం: ప్రభుత్వ విప్ వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం వద్ద ఉన్న శివార్చన స్టేజీ వద్ద శ్రీ సీతారాముల కల్యాణం వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో ఆయన మాట్లాడుతూ.. వేములవాడలో శ్రీ సీతారాముల కల్యాణం సంప్రదాయంగా వస్తుందని వివరించారు. కల్యాణానికి 50వేల భక్తులు వస్తారనే అంచనా మేరకు అన్ని ఏర్పాట్లు చేశామని వెల్లడించారు. పందిళ్లు, ఇతర సౌకర్యాలు ఏర్పాటు చేయించామని పేర్కొన్నారు. నూతన వేదిక వద్ద శ్రీ శివ, శ్రీ సీతారాముల కల్యాణం వేడుకలు దేవాదాయ శాఖ ఆద్వర్యంలో నిర్వహిస్తున్నామని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు విజయవంతంగా అమలు అవుతున్నాయని వివరించారు. శ్రీ సీతారాముల ఆశీస్సులు రాష్ట్ర ప్రభుత్వం, ప్రజలపై ఉండాలని ఆకాంక్షించారు.

## మచ్చ బొల్లారం కాశీపురం హౌసింగ్ సొసైటీల

### శ్రీరామనవమి వేడుకలు ఘనంగా నిర్వహణ

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మార్చి 27 మన వార్త :**అల్వాల్ జిహెచ్ఎంసి సర్కిల్ పరిధిలోని మచ్చ బొల్లారం డివిజన్‌లోని



కాశీపురం హౌసింగ్ సొసైటీలో శ్రీరామనవమి వేడుకలు ఘనంగా, ఆధ్యాత్మిక వాతావరణంలో నిర్వహించబడ్డాయి. “శ్రీరామనవమి కాశీపురం హౌసింగ్ సొసైటీ సభ్యులు” ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలు భక్తి, శ్రద్ధ, సామూహిక ఐక్యతకు ప్రతీకగా నిలిచాయి. కాలనీ మొత్తం పండుగ శోభతో కళకళలాడుతూ, కాలనీలో భక్తి వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా కాలనీ ప్రాంగణాన్ని ప్రత్యేకంగా పూలతోరణాలు, రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించి పండుగ వాతావరణాన్ని సృష్టించారు. ఉదయం వేళ నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో చేరుకుని శ్రీరాముడి నామస్మరణతో కార్యక్రమాలను ప్రారంభించారు. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య గణపతి పూజతో ప్రారంభమైన కార్యక్రమాలు అనంతరం శ్రీరాముడికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు, హోమాలు నిర్వహించడం జరిగింది. శ్రీరామ పట్టాభిషేక ఘట్టాల పఠనం, భజన కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన శ్రీరామచంద్రుని విగ్రహాన్ని పూలతో, పట్టు వస్త్రాలతో అద్భుతంగా అలంకరించి దర్శనార్థం ఉంచారు. అనంతరం నిర్వహించిన శ్రీరామ కళ్యాణం వేడుకలు ఈ కార్యక్రమానికి ముఖ్య ఆకర్షణగా నిలిచాయి. వేద మంత్రాల నడుమ సంప్రదాయ పద్ధతిలో జరిగిన ఈ కళ్యాణోత్సవంలో మహిళలు మంగళహారతులు పట్టి పాల్గొనగా, పురుషులు, యువకులు సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. చిన్నారులు కూడా ఉత్సాహంగా పాల్గొని పండుగ ఆనందాన్ని రెట్టింపు చేశారు. ఈ వేడుకల్లో భాగంగా భక్తులకు పులిహోర, చక్కర పొంగల్, వడపప్పు, పానకం వంటి ప్రసాదాలు పంపిణీ చేయడం జరిగింది. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని చల్లని బట్టర్ మిల్క్ (మజ్జిగ) మరియు నీటి పంపిణీ కూడా ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. అదేవిధంగా అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించగా కాలనీ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని సేవా కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సేవా కార్యక్రమాలు హాజరైన వారందరికీ ఆనందాన్ని కలిగించాయి. కాలనీ సభ్యులు మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం మరింత వైభవంగా ఈ వేడుకలను నిర్వహించాలనే సంకల్పంతో ముందుకు సాగుతున్నామని తెలిపారు. యువతలో సాంప్రదాయాలపై అవగాహన పెంపొందించడం, సమాజంలో ఐక్యతను బలపరచడం తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజాన్ని ఒక తాటిపైకి తీసుకువస్తాయని వారు అభిప్రాయపడ్డారు. మొత్తం కార్యక్రమం శాంతియుతంగా, భక్తి పరవశంలో కొనసాగి కాశీపురం హౌసింగ్ సొసైటీకి మంచి గుర్తింపును తీసుకొచ్చింది. కార్యక్రమం ముగింపులో కాలనీ ప్రజలు పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకుని, శ్రీరాముని ఆశీస్సులు అందరిపై ఉండాలని కోరుకున్నారు. నిర్వాహకుల కృషిని ప్రశంసిస్తూ స్థానికులు అభినందనలు తెలిపారు.

## శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న పైడాకుల అశోక్




**ములుగు జిల్లా మార్చి 27 మన వార్త ప్రతినిధి** ములుగు మండల ఇంచెర్ల గ్రామంలోని రామాలయం, గోవిందరావుపేట మండల కేంద్రంలోని గోవిందరావుపేట, చల్వాయి మరియు పసర, గ్రామాల్లోని రామాలయంలో జరుగు శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవంలో ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ పాల్గొని కనుల పండుగగా జరిగే సీతారాముల కళ్యాణాన్ని వీక్షించి, స్వామి వార్ల ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఈ సందర్భముగా అశోక్ గారు మాట్లాడుతూ ప్రతి గ్రామంలో అత్యంత వైభవంగా ప్రతి ఏటా నిర్వహించే వివాహ వేడుక సీతారాముల వివాహ వేడుక అని, సీతారాముల జంట ఎంతోమందికి ఆదర్శం అని, ఒకరిని ఒకరు అర్థం చేసుకుంటూ, ఒకరి మాటకు ఒకరు వింటూ, ఆది దంపతులుగా ప్రజలందరి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన దంపతులు సీతారాములు అని, ఆ తల్లిదండ్రుల ఆశీర్వాదాలు ప్రతి ఒక్కరిపై ఉండాలని కాంక్షిస్తూ, ప్రతి ఒక్కరు సుఖః సంతోషాలతో వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్న అని అన్నారుఈ కార్యక్రమంలో గోవిందరావుపేట మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ తో పాటుగా ములుగు జిల్లా రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ నాయకులు, ప్రజా ప్రతినిధులు, యూత్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు అందరూ పాల్గొన్నారు.

## సీతాకల్యాణ వైభోగమే రామా కల్యాణ వైభోగమే

### కన్నుల పండుగగా సీతారాముల కళ్యాణం

**భద్రాచలం, మార్చి 27. ( మన వార్త ప్రతినిధి ).**భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానంలో నిర్వహించిన శ్రీ సీతారాముల తిరుకళ్యాణ మహోత్సవం ఈ ఏడాది అత్యంత ఘనంగా, ఆధ్యాత్మిక ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. శ్రీరామనవమి సందర్భంగా నిర్వహించిన ఈ వేడుకలకు తెలుగు రాష్ట్రాల నలుమూలల నుంచి లక్షలాది మంది భక్తులు తరలివచ్చి



క్షేత్రాన్ని కిక్కిరిసేలా చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సతీసమేతంగా పాల్గొని, రాష్ట్ర ప్రభుత్వం తరపున శ్రీ సీతారాములకు పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా మిథిలా స్టేడియంలో నిర్వహించిన తిరుకళ్యాణ మహోత్సవం వేదమంత్రోచ్చారణల మధ్య శాస్త్రోక్తంగా జరిగింది. పూజా కార్యక్రమాలు సంప్రదాయబద్ధంగా కొనసాగగా, ఆలయ అర్చకులు ప్రత్యేకంగా అలంకరించిన శ్రీరామచంద్ర స్వామి, సీతమ్మవార్లకు వివిధ పూజలు నిర్వహించి కళ్యాణోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. వేదపండితుల మంత్రోచ్చారణలు,



మంగళవాయిద్యాలు భక్తుల్లో ఆధ్యాత్మిక భావాన్ని రేకెత్తించాయి. ఆలయం పరిసరాలు విశేషంగా అలంకరించబడగా, భక్తుల రద్దీతో భద్రాచలం క్షేత్రం కళకళలాడింది. భక్తులు దీర్ఘకాలం వేచి ఉండి స్వామివారి దర్శనం పొందారు. మహిళలు, వృద్ధులు, చిన్నారుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టడం విశేషం. భక్తుల భారీ రద్దీని దృష్టిలో ఉంచుకుని అధికారులు విస్తృతంగా ఏర్పాట్లు చేశారు. త్రాగునీరు, అన్నప్రసాదం, వైద్యశిబిరాలు, భద్రతా చర్యలు పకడ్బందీగా అమలు చేయడంతో ఎలాంటి అంతరాయాలు లేకుండా కార్యక్రమాలు సజావుగా జరిగాయి. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, కొండా సురేఖ, ఎంపీ పోరిక బలరాం నాయక్ తదితర ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. భక్తి ఉత్సాహంతో కళకళలాడిన భద్రాచలం శ్రీరామనవమి వేడుకల సందర్భంగా భద్రాచలం క్షేత్రం భక్తి తరంగాలతో నిండిపోయింది. దేశం నలుమూలల నుంచి వచ్చిన భక్తులు “జై శ్రీరామ్” నినాదాలతో క్షేత్రాన్ని మార్మోగించారు. కళ్యాణ మహోత్సవం ద్వారా శ్రీ సీతారాముల దివ్య కలయికను తిలకించిన భక్తులు ఆధ్యాత్మిక ఆనందంలో మునిగిపోయారు.

## విద్యుత్ సమస్యను వెంటనే పరిష్కరించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

**కల్వకుర్తి. మార్చి 27.మన వార్తా ప్రతినిధి.**తలకొండపల్లి మండలం చీపునుంతల గ్రామంలో గతకాలంగా



విద్యుత్ సమస్యతో ప్రజలు అనేకఇబ్బందులుపడుతున్నారు.ఈ సమస్యను గ్రామ సర్పంచ్ గుజ్జుల లక్ష్మమ్మ కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి దృష్టికి తీసుకోవడంతో విద్యుత్ ఏ.ఈ.మరియు ఏ.డి.తో మాట్లాడి 100కేవీ ట్రాన్స్ ఫార్మర్ గ్రామానికి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో రావడం జరిగింది.ఇట్టి ట్రాన్స్ఫార్మర్ ను మార్చడంతో గ్రామ విద్యుత్ సమస్య పరిష్కారం అవుతుందని గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి కి గ్రామ ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గుజ్జుల లక్ష్మమ్మ, అధ్యక్షులు మలే రామచంద్రారెడ్డి, నాయకులు వెంకరాజు రెడ్డి, మాజీ సర్పంచ్ బండి రఘుపతి, వార్డు సభ్యులు శ్రీరామ్, అంజమ్మ, ఎస్సీ సెల్ అధ్యక్షులు శ్రీశైలం, బి.సి. సెల్ అధ్యక్షులు మల్లేష్, పెంటయ్య, చెన్నయ్య, కృష్ణా తదితరులు పాల్గొన్నారు

## సీతారామ చంద్రస్వామి కళ్యాణం అనంతరం చిన్ననాటి స్నేహితులు గురువుగారితో కలయిక

**-ఎస్ఎస్సి బ్యాచ్ స్పందన ఫౌండేషన్ వారిచే లడ్డు ప్రసాద వితరణ...**

**మన వార్త గంభీరావుపేట ప్రతినిధి మార్చి 26** గంభీరావుపేట మండల కేంద్రంలోని శ్రీ సీతారామ స్వామి



కళ్యాణ మహోత్సవం సందర్భంగా చిన్ననాటి స్నేహితుడు గురువుగారైన లక్కిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి గారితో కలిసి స్నేహితులందరూ కలుసుకున్నారు దాదాపు 32 సంవత్సరాల నుండి ప్రతి సంవత్సరం కల్యాణ అనంతరం కలుసుకుంటారు వీడు ఒక స్పందన పౌండేషన్ ప్రారంభించి ప్రతి సంవత్సరం భక్తులకు లడ్డు ప్రసాద వితరణ అందిస్తారు ఈ ఫౌండేషన్ ద్వారా ఆనాథులకు సహాయం చేస్తారు వారి గురువుగారైన లక్కిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి బ్యాచ్ వాళ్ళ ఎంతో ఎత్తుకు ఎదగాలని తన దగ్గర నేర్చుకున్న విద్యను మంచి పనులకు వాడాలని ఇలాంటి సేవలు మరెన్నో అందించాలని వారు సూచించారు అలాగే ఇలాంటి శిష్యులు తనకు మిత్రులుగా ఉంటారని వారు సూచించారు ఈ కార్యక్రమంలో హెచ్ఎం లక్కిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి మరియు పదవ తరగతి చిన్ననాటి స్నేహితులు

## అనంతారంలో ఘనంగా సీతారాముల కళ్యాణం..



**ఇల్లంతకుంట,మార్చి 27 (మన వార్త ప్రతినిధి ):**రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని అనంతారం గ్రామంలో శ్రీ సీతారాముల శివాంజనేయ దేవాలయంలో శుక్రవారం సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా,కన్నుల పండుగగా జరిగింది.సర్పంచ్ వొల్లాల రజిత వెంకటేశం ఆధ్వర్యంలో వేద పండితులు,వేదమంత్రాల సాక్షిగా జరిగిన ఈ కళ్యాణ మహోత్సవం జన సందోహం నడుమ భక్తి శ్రద్ధలతో కొనసాగింది.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రకృతి రమణీయతలకు నిలయమని,జిల్లాలో ఎన్నో ప్రాచీన ఆలయాలు,పురాతన కట్టడాలు ఉన్నాయని పేర్కొన్నారు.అందులో అనంతారం గ్రామంలోని రామాలయం ప్రత్యేక చరిత్ర కలిగినదని తెలిపారు.పూర్వకాలంలో రాతి శిలలతో నిర్మితమైన ఈ ఆలయాన్ని పలు గ్రామాల నుంచి వచ్చిన భక్తులు దర్శించి,దాని అద్భుత నిర్మాణ శైలిని చూసి విశేషంగా ఆకర్షితులయ్యారని తెలిపారు.ప్రతి సంవత్సరం శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని గ్రామ ప్రజల సహకారంతో ఘనంగా నిర్వహిస్తున్నామని వెల్లడించారు.కళ్యాణోత్సవం సందర్భంగా ఆలయ ప్రాంగణంలో సంప్రదాయం ప్రకారం పచ్చని పాలపొరకతో పందిరి ఏర్పాటు చేసి అందంగా అలంకరించారు.శ్రీరామనవమికి ఒకరోజు ముందుగానే రామ భక్తుల ఆధ్వర్యంలో చేసిన అలంకరణలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.పెద్ద ఎత్తున మహిళలు ఆలయంలో ఆసీనులై కార్యక్రమంలో పాల్గొన్నారు.కళ్యాణ మహోత్సవం అనంతరం మహిళలు దేవుళ్లకు ఓడి బియ్యం సమర్పించి తమ భక్తిని చాటుకున్నారు.వచ్చిన భక్తులకు బెల్లం పానకం,అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.అనంతరం రాములవారి శోభాయాత్ర గ్రామ వీధుల్లో ఘనంగా సాగింది.హనుమాన్ భక్తులు,భజన బృందాల గానాలతో గ్రామం మార్మోగింది.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కదం జయంత్,వార్డు సభ్యులు,గ్రామ ప్రజలు,మాజీ ప్రజా ప్రతినిధులు,పెద్దలు,యువకులు,రామ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సవాన్ని విజయవంతం చేశారు.

## గోదావరి పుష్కరాల నాటికి భద్రాచలం ఆలయ అభివృద్ధి తొలి దశ పూర్తి : మంత్రి కొండా సురేఖ



**భద్రాచలం, మార్చి 27. ( మన వార్త ప్రతినిధి ).**గోదావరి పుష్కరాల నాటికి భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం అభివృద్ధి పనుల తొలి దశను పూర్తి చేయనున్నట్లు రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తెలిపారు. శుక్రవారం నిర్వహించిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు.భద్రాచలంలోని శ్రీ సీతారాముల కళ్యాణానికి ప్రత్యేక ప్రాధాన్యత ఉందని, దేశవ్యాప్తంగా కోట్లాది మంది భక్తులు ఈ వేడుకను వీక్షిస్తారని మంత్రి పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తరువాత మూడోసారి ఈ మహోత్సవంలో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు, డిప్యూటీ సీఎం మరియు స్థానిక ప్రజాప్రతినిధుల సహకారంతో అవసరమైన భూ సేకరణ చేపట్టిన తరువాత, రూ.351 కోట్ల వ్యయంతో ఆలయ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసినట్లు వెల్లడించారు. గోదావరి పుష్కరాల నాటికి తొలి విడత పనులను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.తదుపరి విడత నిధులను విడుదల చేసి, కృష్ణ పుష్కరాల నాటికి మొత్తం అభివృద్ధి పనులను పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు మంత్రి వివరించారు. కళ్యాణ మహోత్సవాన్ని వీక్షించిన భక్తులందరికీ శ్రీరామచంద్ర స్వామి ఆశీస్సులు కలగాలని, రాష్ట్ర ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు దైవానుగ్రహం కలగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

## సీతారాముల కళ్యాణం మహోత్సవానికి హాజరైన నర్సాపూర్ కాంగ్రెస్ నాయకులు



**వెంకటాపూర్ రామప్ప 27 మార్చి మన వార్త ప్రతినిధి** శ్రీదేవి భూదేవి సహిత చెన్నకేశవ ఆలయంలో అర్చకులు ప్రతాపురం శ్రీ నివాసాచార్యులు మరియు సాత్వికాచార్యులు చే జరుపబడినది శ్రీ సీతారాముల కళ్యాణం మహోత్సవ కార్యక్రమానికి నర్సాపూర్ గ్రామంలో నర్సాపూర్ కాంగ్రెస్ నాయకులు హాజరు కావడం జరిగింది ఈ కార్యక్రమంలో నర్సాపూర్ గ్రామ కమిటీ అధ్యక్షులు బొచ్చు అశోక్ మాజీ సింగల్ విండో వైస్ చైర్మన్ ఆరె విజేందర్ మాజీ సింగిల్ విండో డైరెక్టర్ పటేల్ రమణారెడ్డి (కొండన్న) పసుల రవీందర్ సాదు రాజుగారు, మేడం రమణాకర్ చక్రపు మనోహర్ యువజన కాంగ్రెస్ జిల్లా నాయకులు అప్పిడి మహిపాల్ రెడ్డి ,బొచ్చుసుజాత- సమ్మయ్యగారు యూత్ కాంగ్రెస్ వెంకటాపూర్ మండలం వర్కింగ్ ప్రెసిడెంట్ పసుల అజయ్ పటేల్ , సింగరకుంటపల్లి గ్రామ సర్పంచ్ వక్కల ఉష- రాజేందర్ మరియు కుర్రి రమేష్ మాటేటి సంపత్ చల్లురి రమేష్ తాడూరు మహేందర్ మేడబోయిన రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు

## కన్నుల పండుగగా శ్రీ సీతారాముల కళ్యాణం...

**-గంగాధర క్షేత్రంలో భక్తజన సందోహం వైభవంగా నిర్వహించిన మూగు నాగరాజు శర్మ...**

**ఇల్లంతకుంట,మార్చి 27 (మన వార్త ప్రతినిధి):**ఇల్లంతకుంట మండల కేంద్రంలోని గంగాధర క్షేత్రంలో శ్రీ సీతారాముల



కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా,కన్నుల పండుగగా నిర్వహించారు.ఆలయ వ్యవస్థాపకులు,ప్రముఖ పురోహితులు,ఉపసర్పంచ్ మూగు నాగరాజు శర్మ ఆధ్వర్యంలో అత్యంత భక్తి శ్రద్ధలతో కార్యక్రమం జరిగింది.వేద పండితులు వేద మంత్రాల సాక్షిగా సీతారాముల కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించగా,భారీగా భక్తజన సందోహం కనిపించింది. మహిళలు పెద్ద సంఖ్యలో ఆలయంలో ఆసీనులై పాల్గొన్నారు.కళ్యాణ మహోత్సవం అనంతరం భక్తులకు ముత్యాల తలంబ్రాలను మూగు నాగరాజు శర్మ అందజేశారు.అనంతరం హనుమాన్ స్వామివారికి ప్రత్యేక అన్నప్రసాద వితరణ నిర్వహించి,భక్తులందరికీ కూడా అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు.ఆలయం పరిసరాల్లో చలువ పందిరులు ఏర్పాటు చేసి,బెల్లం పానకం,మంచినీటి వంటి సౌకర్యాలను కల్పించారు.మండల నలుమూలల నుంచి పెద్ద ఎత్తున భక్తులు విచ్చేసి కార్యక్రమంలో పాల్గొన్నారు.అనంతరం భక్తులు ఓడి బియ్యం పోసి తమ మొక్కులు చెల్లించుకున్నారు.

## కల్వకుర్తి నందిని హోటల్ లో వడ సాంబార్ లో పురుగులు- ఫుడ్ ఇన్స్పెక్టర్ తనిఖీ

**-కిచెన్ రూమ్ కంపు కంపు అపరి శుభ్రంగా ఉన్న నీటితో సాంబార్ తయారీ...**

**కల్వకుర్తి. మార్చి 27 మన వార్తా ప్రతినిధి** నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ వద్ద నందిని ఉ




డిపి హోటల్ లో వడ సాంబార్ లో పురుగులు వినియోగదారుడు సాంబార్ వడ తీసుకుంటే అందులో పురుగు ను చూసి ఒక్కసారిగా కంగుతిన్నాడు. నందిని హోటల్ యాజమాన్యం మా హోటల్లో పురుగులు రావడం మామూలే తింటే తినండి లేకుంటే లేదు అనే సమాధానం చెప్పడంతో తన మిత్రుని ద్వారా జిల్లా ఫుడ్ ఇన్స్పెక్టర్ కు సమాచారం ఇవ్వగా తక్షణమే స్పందించిన ఫుడ్ ఇన్స్పెక్టర్ శ్రీలత నందిని ఉడిపి హోటల్ ని తనిఖీ చేశారు.హోటల్లో గల కిచెన్ రూమ్ అపరిశుభ్రతను చూసి హోటల్ యాజమాని పై తీవ్రంగా ఆగ్రహించారు.కిచెన్ రూమ్ లో అపరిశుభ్రమైన నీటితో నిండి రూమ్ మొత్తం అపరిశుభ్రంగా ఉందని శుభ్రంగా ఉంచాలని వినియోదారులకు నాణ్యత గల టిఫిన్ ని అందించాలని కేసు నమోదు చేసి తగిన పెనాల్టీ విధిస్తామని ఫుడ్ ఇన్స్పెక్టర్ శ్రీలత మరియు శైలజ తెలిపారు. కల్వకుర్తి నియోజకవర్గం ప్రజలు వెంటనే స్పందించి కల్వకుర్తికి వచ్చి నందిని హోటల్ పై కేసు నమోదు చేసిన ఫుడ్ ఇన్స్పెక్టర్ శ్రీలత మరియు శైలజ గారిని కృతజ్ఞతలు తెలియజేశారు.

## రాములోరి సేవలో భద్రాచలం కెమిస్ట్స్ సభ్యులు...

**- రామ భక్తులకు మజ్జిగ, పానకం పంపిణీ...**

**భద్రాచలం, మార్చి 27. ( మన వార్త ప్రతినిధి ).**భద్రాచల శ్రీ సీతారామ చంద్రస్వామి వారి తిరు కళ్యాణ మహోత్సవం




సందర్భంగా రామస్మరణతో విచ్చేసిన భక్తులకు భద్రాచలం కెమిస్ట్స్ సభ్యులు సేవా కార్యక్రమం నిర్వహించారు. తమ వంతు సహకారంగా భక్తులకు పానకం, మజ్జిగలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కెమిస్ట్స్ సభ్యులు మాట్లాడుతూ, శ్రీ సీతారాముల కళ్యాణాన్ని వీక్షించడానికి నలుమూలల నుంచి వచ్చే భక్తులకు సేవ చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. రాములోరి సేవలో భాగస్వాములు కావడం తమ అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు. ప్రతి సంవత్సరం శ్రీరామనవమి సందర్భంగా భక్తులకు తమవంతు సహాయ సహకారాలు అందిస్తున్నామని పేర్కొన్నారు.ఇకపై మరిన్ని సేవా కార్యక్రమాలతో ముందుకు సాగాలని సంకల్పించామని తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

## స్తంభంపల్లి సాయిబాబా ఆలయంలో వైభవంగా సీతారాముల కళ్యాణం...



**బోయిన్పల్లి మార్చి 27 (మన వార్త )**బోయిన్పల్లి మండలం స్తంభంపల్లి గ్రామంలోని సాయిబాబా ఆలయంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని నిర్వహించిన ఈ కార్యక్రమంలో గురూజీ డాక్టర్ దేవదాస్ స్వామి వేద పండితులు మంత్రోచ్చారణల మధ్య సంప్రదాయబద్ధంగా కళ్యాణాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయం భక్తజనాలతో కిటకిటలాడింది. గ్రామ ప్రజలు, పరిసర ప్రాంతాల భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీ సీతారాముల దివ్య కల్యాణాన్ని దర్శించుకుని ఆశీర్వాదాలు పొందారు. భక్తి గీతాలు, మంగళ వాయిద్యాలు కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.కళ్యాణోత్సవంలో భాగంగా తలంబ్రాలు, పట్టు వస్త్రాలు సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు సమన్వయం చేసి విజయవంతంగా నిర్వహించారు.

## జంట గ్రామాలలో శ్రీ సీతారామాంజనేయ కళ్యాణోత్సవం

**-ఎదుర్కొల్లు మరియు కళ్యాణోత్సవం..**

**మన వార్త (27 మార్చ్ 2026):** వికారాబాద్ జిల్లా చౌడపూర్ మండలపరిధి లోగల జంట గ్రామాలైన మందిపల్ -చౌడపూర్



లో శ్రీ సీత రామ చంద్రమూర్తి కళ్యాణ మహోత్సవంలో భాగంగా గురువారం రోజు సాయంత్రం ఏడు గంటల సమయంలో మందిపల్ గ్రామంలోని శ్రీ ఓంకారేశ్వర ఆలయం నుండి సీతా అమ్మవారిని చౌడపూర్ లో గల రామాలయం వరకు మశీడిపాల్ చౌడాపూర్ పురవీధుల్లో నుంచి ఊరేగింపుగా తీసుకెళ్లడం జరిగింది. ఈ కార్యక్రమంలో నంది కోలాటలు,భక్తుల ఆటపాటలు, టపాకాయల చప్పుడుతో యావత్ భాక్తుల సందడితో,చిన్నారులు ఉల్లాసంగా ఆడుతూ పాడుతూ భక్తిశ్రద్ధలతో అమ్మవారి ఎదురుకోళ్ల కార్యక్రమం ముగిసింది.మరసటి రోజు అయినా శుక్రవారం ఉదయం11గంటల సమయం లో జంట గ్రామాల పురాజనుల మధ్యలో చౌడపూర్ గ్రామం మండలం లో రాములవారి సీతామాత వివాహ మహోత్సవం అంగరంగ వైభవంగా చిన్నలు,పెద్దలు అధికారులు అనాధికారులు ఉద్యోగస్తులు గ్రామ పెద్దలు గ్రామ అధికారులు అందరూ కలిసికట్టుగా కళ్యాణ మహోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించడం జరిగింది. కళ్యాణా అనంతరం అన్న ప్రసాదం వితరణ కార్యక్రమం చేయడం కూడా జరిగింది.ఈ కార్యక్రమంలో ఇరు గ్రామాల పెద్దలు పార్టీలకతీతంగా అందరు కూడా పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో చిన్నలు పెద్దలు ఇరు గ్రామాల యువకులు పాల్గొనడం జరిగింది.

## అంగరంగ వైభవంగా శ్రీ సీతారామ స్వామి కళ్యాణ మహోత్సవం

**మన వార్త ప్రతినిధి/ గంభీరావుపేట మార్చి 27** రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని శ్రీ సీతారామ



దేవాలయంలో శ్రీరామనవమి సందర్భంగా శుక్రవారం రోజు శ్రీ సీతారామస్వామి వారి కళ్యాణం అంగరంగ వైభవంగా, కన్నుల పండుగగా నిర్వహించడం జరిగింది. ఆలయ కమిటీ చైర్మన్ మల్లు గారి నర్సాగౌడ్ మరియు ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కళ్యాణమహోత్సవానికి ముఖ్యఅతిథిగా మాజీ శాసనసభ్యులు కటుకం మృత్యుంజయం, కొండూరి రవీందర్ రావు ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఇట్టి కళ్యాణ మహోత్సవానికి మండల ప్రజలు మరియు వివిధ గ్రామాల నుంచి కాకుండా వేరే జిల్లాల నుండి భక్తులు అధిక సంఖ్యలో హాజరై కళ్యాణ మహోత్సవాన్ని తిలకించారు . భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదములు స్వీకరించినారు. ఈ కళ్యాణ మహోత్సవానికి అన్నదాతలుగా ఆక్స్ఫర్డ్ యాజమాన్యంమరియు లడ్డు వితరణ స్వచ్ఛంద సేవా సంస్థ, పులిహోర దాతలుగా నిలిచిన 2001 బ్యాచ్, మరియు మజ్జిగ వితరణ చేసిన వారికి ఆలయ కమిటీ చైర్మన్ మరియు కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. పూజా కార్యక్రమం అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం స్వామివారిని పురవీధుల గుండా ఊరేగింపుగా ప్రజల దర్శనార్థం స్వామివారిని ప్రజలకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో గంభీరావుపేట మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ మల్లు గారి పద్మ తో పాటు ఉప సర్పంచ్ కమలాకర్ రెడ్డి వార్డు సభ్యులు, కొత్తపెల్లి సర్పంచ్ బాలరాజు గౌడ్, ఆలయ కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## చిలుకానగర్ గుట్ట పై ఘనంగా సీతారాముల కళ్యాణ మహోత్సవం



తెలంగాణస్టేట్ బ్యూరో, భాస్కర్ చారి, మార్చి 27, మనవార్త.ఆలయ ధర్మకర్త గుడి స్వర్ణ మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని చిలుకానగర్ గుట్టపై కొలువైన శ్రీ అభయాంజనేయ స్వామి వారి దేవాలయంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం నేత్రపర్వంగా సాగింది. ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిథిగా మల్కాజ్గిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి స్థానిక వివిధ రాజకీయ పార్టీల నాయకులు, భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. కళ్యాణం అనంతరం భక్తులందరికీ తీర్థ ప్రసాద వితరణ, అన్నదాన కార్యక్రమం నిర్వహించబడింది. చిలుకానగర్ ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామివారి కృపకు పాత్రులయ్యారు.

## శ్రీరామనవమి ఉత్సవాల్లో పాల్గొన్న సింగిరెడ్డి పద్మారెడ్డి

**-శ్రీ సీతారాముల ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని ప్రత్యేక పూజలు...**

తెలంగాణస్టేట్ బ్యూరో, భాస్కర్ చారి, మార్చి 27, మనవార్త.శ్రీరామనవమి పురస్కరించుకుని శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవ వేడుకలు మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ పరిధిలో వాడవాడల అంగరంగ వైభవంగా జరిగాయి. వెస్ట్ ధీమ్ రెడ్డి నగర్ శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయం, మేడిపల్లి శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయం తదితర కాలనీలలో జరిగిన శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవంలో ముఖ్యఅతిథిగా మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జరిగిన అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నప్రసాదాన్ని వడ్డించారు. శ్రీ సీతారాముల ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని వేడుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కాలనీ అసోసియేషన్ సభ్యులు కాలనీవాసులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## రాములోరి సేవలో భద్రాచలం రామ్స్ సేవాసమితి సభ్యులు

**రెండు రోజుల పాటు వేలాది భక్తులకు అన్నప్రసాద వితరణ**

భద్రాచలం, మార్చి 27. (మన వార్త ప్రతినిధి).భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి వారి తిరుకళ్యాణ మహోత్సవం సందర్భంగా భక్తి, సేవాభావాలతో ముందుండే రామ్స్ సేవాసమితి మరోసారి విశిష్ట సేవా కార్యక్రమంతో ప్రత్యేక గుర్తింపు పొందింది. రామస్మరణతో దేశం నలుమూలల నుండి విచ్చేసిన వేలాది మంది భక్తులకు సమితి సభ్యులు రెండు రోజుల పాటు అన్నప్రసాద వితరణ నిర్వహించి తమ సేవా తపనను చాటుకున్నారు.కళ్యాణ మహోత్సవానికి ముందురోజు గురువారం రాత్రి జరిగిన ఎదుర్కోలు మహోత్సవం సందర్భంగా సుమారు 4000 మంది భక్తులకు అన్నప్రసాదం అందించారు. రాత్రివేళలలో కూడా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, సమగ్ర ఏర్పాట్లతో భోజన వసతి కల్పించడం విశేషం అలాగే శ్రీరామనవమి పర్వదినమైన శుక్రవారం ఉదయం మరో 1500 మంది భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ విధంగా రెండు రోజుల పాటు నిరంతరంగా సాగిన అన్నప్రసాద వితరణ కార్యక్రమం భక్తుల ప్రశంసలు అందుకుంది. ఈ సందర్భంగా రామ్స్ సేవాసమితి సభ్యులు మాట్లాడుతూ, శ్రీ సీతారాముల కళ్యాణాన్ని దర్శించడానికి వచ్చే భక్తులకు సేవ చేయడం తమకు అపారమైన ఆనందాన్ని ఇస్తుందని తెలిపారు. ముఖ్యంగా ఎదుర్కోలు మహోత్సవానికి కూడా సుదూర ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరవుతారని, అందువల్ల నవమికి ముందురోజే అన్నదానం నిర్వహించడం తమ సేవా ధర్మంగా భావిస్తున్నామని పేర్కొన్నారు.ప్రతి సంవత్సరం శ్రీరామనవమి సందర్భంగా భక్తులకు తమవంతు సహాయ సహకారాలు అందించడం సమితి పరంపరగా కొనసాగుతోందని, భవిష్యత్తులో మరింత విస్తృతంగా సేవా కార్యక్రమాలు చేపట్టాలని సంకల్పించామని వెల్లడించారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన దాతలు, సభ్యులకు రామ్స్ సేవాసమితి తరపున సభ్యులు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. భక్తులకు ఆహారం అందించడం ద్వారా "మనవ సేవే మాధవ సేవ" అనే సిద్ధాంతాన్ని ఆచరణలో పెట్టిన రామ్స్ సేవాసమితి సేవా కార్యక్రమం భద్రాచలంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.



## రామన్న చిత్రపటానికి పూలమాలవేసి జోహార్లు అర్పించిన కుంజ సూర్య



**ములుగు జిల్లా మార్చి 27 మన వార్త ప్రతినిధి** కొత్తగూడ మండలంలోని మోకాళ్లపల్లి గ్రామం లోకుంజా.రామన్న 22వ వర్ధంతి తెలంగాణా రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి-కుంజా.సూర్య జరుపగా,,ఇట్టి కార్యక్రమానికి హాజరై,వారి చిత్రపటానికి పూలమాలవేసి,ఘన నివాళి అర్పించిన తెలంగాణా రాష్ట్ర పంచాయితీరాజ్ డైరెక్టర్-బైరెడ్డి.భగవాన్ రెడ్డి వారితోపాటు వెంకటాపూర్(రామప్ప)మండల వర్కింగ్ ప్రెసిడెంట్-బండి.శ్రీనివాస్,జిల్లా ప్రధాన కార్యదర్శి-వేముల.చంద్రాకర్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు-పొనగంటి.రవి మరియు తదితర నాయకులు పాల్గొన్నారు

## అంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణం..



**ఇల్లందకుంట ప్రతినిధి, మార్చి 27( మన వార్త ప్రతినిధి):**అపర భద్రాద్రి ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో శుక్రవారం శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా జరిగింది. కళ్యాణ మహోత్సవవేల అపర భద్రాద్రి శ్రీ రామనామ స్మరణతో మారు మ్రోగింది ఆలయ నిర్వహణ అధికారి కందల సుధాకర్ దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ సుప్రియ ఆలయ చైర్మన్ ఇంగిలే రామారావు అర్చకులు శేషం వంశీధరచార్యులు పర్యవేక్షణలో అత్యంత వైభవపీతంగా నిర్వహించారు ప్రభుత్వం తరపున స్వామివారికి ముత్యాల తలంబ్రాలు పట్టు వస్త్రాలు రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, సిపి గౌస్ అలాం కాంగ్రెస్ పార్టీ హుజరాబాద్ నియోజకవర్గ ఇంచార్జి ప్రణవ్ తో కలిసి ముత్యాల తలంబ్రాలు పట్టు వస్త్రాలు స్వామివారికి సమర్పించారు ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ కు ఆలయ సిబ్బంది పూర్ణకుంభ మేళతాళాలతో ఘనంగా స్వాగతం పలికారు ఉదయం 10 గంటలకు ఆలయ అర్చకులు ధ్వజారోహణ అగ్ని ప్రతిష్ట ప్రత్యేక పూజలు నిర్వహించి ఉత్సవమూర్తులను పట్టు వస్త్రాలతో సర్వాంగ సుందరంగా అలంకరించి ఉదయం 11 గంటలకు ఎదురుకోల్ల మండపంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి పోలీసు బందోబస్తు మధ్య మండపం వద్దకు ఉత్సవమూర్తులను తీసుకువచ్చారు అనంతరం ఆలయ అర్చకులు వేద మంత్రోత్సరణలతో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ ఘట్టాన్ని సాంప్రదాయ బద్దంగా ఘనంగా నిర్వహించారు ఆలయ ఆవరణలో ఈ సమయంలో భక్తులు శ్రీ రామ నామస్మరణతో మారూ మ్రోగింది హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి స్వామి వారికి ముత్యాల తలంబ్రాలు పట్టు వస్త్రాలు సమర్పించారు .పొన్నం సత్తయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని మంత్రి పోన్నం ప్రభాకర్ ప్రారంభించారు.భక్తుల కోసం కాటన్ రైస్ మిల్లర్ల ఆధ్వర్యంలోమహా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు మిల్లర్లను మంత్రి పొన్నం ప్రత్యేకంగా అభినందించారు భక్తులకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా చలువ పందిళ్ళు మంచినీటి సౌకర్యార్థాన్ని భక్తుల కోసం కూలర్లు ఏర్పాటు చేశారు హుజురాబాద్ ఏసిపి మాధవి నేతృత్వంలో రూరల్ సీఐ లక్ష్మీనారాయణ ఇల్లందకుంట ఎస్సై క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో పటిష్ట పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు లక్ష్మి కిరణ్. అశ్విని తానాజీ వాకిడే .ఆర్డీవో రమేష్ బాబు. తాసిల్దార్ భాస్కర్. ఎంపీడీవో పుల్లయ్య. దేవస్థాన చైర్మన్ ఇంగిలే రామారావు. ఆలయ కమిటీ సభ్యులు అర్చకులు ఆలయ సిబ్బంది భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# 15 ఏళ్లుగా అన్నదాన సేవ..



**ఇళ్ళందకుంట,మార్చి 27( మన వార్త ప్రతినిధి):**ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవం సందర్భంగా జిల్లా రైస్, కాటన్ మిల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గత 15 సంవత్సరాలుగా నిరంతరం అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ప్రతి ఏడాది భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని సమృద్ధిగా అన్నప్రసాదం సిద్ధం చేసి వేలాది మందికి భోజన సదుపాయం కల్పిస్తున్నారు. ఈ సేవా కార్యక్రమం ద్వారా అసోసియేషన్ సభ్యులు తమ సామాజిక బాధ్యతను చాటుకుంటూ భక్తులకు సౌకర్యం కల్పిస్తున్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు, దాతలు, సేవకులు పాల్గొని అన్నదానాన్ని విజయవంతం చేస్తున్నారు.

# భక్తులకు మజ్జిక పంపిణీ..




**జమ్మికుంట, మార్చి 27( మన వార్త ప్రతినిధి):**జమ్మికుంట పట్టణంలోని అవొపా ఆధ్వర్యంలో శ్రీసీతరామచంద్ర స్వామి కళ్యాణానికి వచ్చిన భక్తులకు ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా మంచిగా పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు ఆకినపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ సభ్యుల సహకారంతో ఇలాంటి సేవ కార్యక్రమాలు ప్రతి సంవత్సరం నిర్వహిస్తామని, ఆ భగవంతుని కృపతో ప్రజలందరూ సుఖ: సంతోషాలతో ఉండాలని ప్రత్యేక పూజలో పాల్గొన్నట్టు తెలిపారు .జమ్మికుంట పట్టణంలోని రైల్వేస్టేషన్ ఆవరణలో శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణం అత్యంత వైభవంగా జరిగింది.వేదపండితుల మంత్రోచ్చారణతో కళ్యాణ ఘట్టం వైభవంగా జరిగింది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కళ్యాణాన్ని తిలకించి తరించారు అన్నారు. ఈ కార్యక్రమంలో అవొపా ముఖ్య నాయకులు, సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నియోజకవర్గ అధ్యక్షుడిగా జవ్వాజి కుమార్ నియామకం..



**ఇళ్ళందకుంట,మార్చి 27( మన వార్త ప్రతినిధి):**తెలంగాణ ఉద్యమకారుల ఫోరం హుజురాబాద్ నియోజకవర్గ అధ్యక్షుడిగా ఇల్లందకుంట మండలం సిరిసేడు కి చెందిన జవ్వాజి కుమార్ (జెకె) ఏకగ్రీవంగా నియా నియమితులయ్యారు. రాష్ట్ర అధ్యక్షులు ఓరుగంటి ఆనంద్ ఆదేశాల మేరకు, కరీంనగర్ జిల్లా కన్వీనర్ కనకం కుమారస్వామి చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జవ్వాజి కుమార్ మాట్లాడుతూ.. రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్, జిల్లా కన్వీనర్ కనకం కుమారస్వామికి కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం గత 14 సంవత్సరాలుగా నియోజకవర్గంలోని విద్యార్థులను చైతన్యవంతం చేసి ఉద్యమంలో భాగస్వామ్యం చేయించినట్లు చెప్పారు. లాఠీ దాడులు, తుపాకీ తూటాలు ఎదురైనా భయపడకుండా ధర్నాలు, రాస్తారోకోలు, వంటవార్పులు, సాగరహారం, మానవహారం వంటి అనేక ఉద్యమ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించినట్లు తెలిపారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఉద్యమకారుల భవిష్యత్తు అనిశ్చితిలో ఉందని, వారి హక్కులు, సంక్షేమం కోసం మళ్లీ అందరినీ ఏకం చేసి పోరాటాలు కొనసాగిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దబ్బేట రాజు, జానీ, కొమ్ము అశోక్, కంది దిలీప్ రెడ్డి, పుట్ట రాజు, ఒల్లాల శ్రీకాంత్, తుపాకుల సతీష్, జోడు కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ దేవాలయంలో సీతారాముల కళ్యాణం..



**జమ్మికుంట, మార్చి 27( మన వార్త ప్రతినిధి):**పట్టంలోని పంచముఖ హనుమాన్ దేవాలయంలో శ్రీరాములవారి కళ్యాణం ఘనంగా నిర్వహించారు. కళ్యాణ మహోత్సవానికి సింగిల్ విండో మాజి చైర్మన్ పొనగంటి సంపత్ పొనగంటి శ్రీలత సతీ సమేతంగా పట్టువసాలు తలంబ్రాలు పట్టు పంచలు స్వామివారికి కళ్యాణానికి సంబంధించిన పూజా సామాగ్రి అందించారు.

## జిల్లాలో గ్యాస్ సిలిండర్లకు కొరతలేదు



**రాజన్న సిరిసిల్ల, మార్చి - 27 (మన వార్త )**జిల్లాలో గ్యాస్ సిలిండర్లకు కొరత లేదని కలెక్టర్ గరిమ అగ్రవాల్ స్పష్టం చేశారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా జిల్లాలో సిలిండర్ల నిల్వలు ఉన్నాయని తెలిపారు. ఈ విషయంలో ఎలాంటి అపోహలు పడవద్దని, వదంతులు నమ్మవద్దని సూచించారు. గృహ వినియోగదారులు తొందరపడి గ్యాస్ బుక్ చేసుకోవద్దని తెలిపారు. తమ అవసరాలకు అనుగుణంగా గ్యాస్ బుకింగ్ చేసుకోవాలని సూచించారు. గ్యాస్ సిలిండర్ పక్కదారి పట్టినా.. బ్లాక్ దందా చేసిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎల్పీజీ గ్యాస్ సరఫరా విషయమై జిల్లాలో కంట్రోల్ రూమ్‌ను ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కంట్రోల్ రూమ్ ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు. జిల్లాలో ఎల్పీజీ గ్యాస్‌కు సంబంధించిన సమస్యలు ఎదురైతే వినియోగదారులు 80084 29738 ఫోన్ నంబర్‌కు సంప్రదించి తమ ఫిర్యాదులను తెలియ జేయవచ్చని పేర్కొన్నారు. ఎల్పీజీ గ్యాస్ సరఫరా, పంపిణీకి సంబంధించిన సమస్యలను పర్యవేక్షించడంతోపాటు వినియోగదారుల ఫిర్యాదులను స్వీకరించి, పరిష్కరించే చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. కంట్రోల్ రూమ్‌లో నమోదు అయ్యే ఫిర్యాదులను సంబంధిత అధికారులు, ఎల్పీజీ గ్యాస్ ఏజెన్సీలకు తెలియజేసి త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ గరిమ అగ్రవాల్ పేర్కొన్నారు.

## భక్తి శ్రద్ధలతో సాగిన చంద్రప్రభ వాహన తిరువీధి సేవ...



**భద్రాచలం, మార్చి 27. ( మన వార్త ప్రతినిధి ).**భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి వారి వార్షిక ఉత్సవాలలో భాగంగా చంద్రప్రభ వాహనంపై స్వామివారి తిరువీధి సేవ భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా స్వామివారు అలంకారప్రియుడిగా, దివ్య కాంతులతో మెరిసిపోతూ చంద్రప్రభ వాహనంపై విహరిస్తూ భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ వేదపండితుల మంత్రోచ్చారణలు, మంగళవాయిద్యాల నాదాలు, భజనలు మధ్య స్వామివారి ఊరేగింపు అత్యంత వైభవంగా సాగింది. తిరువీధులన్నీ భక్తులతో కిక్కిరిసిపోవడంతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. మహిళలు హారతులతో స్వాగతం పలుకగా, భక్తులు "జై శ్రీరామ్" నినాదాలతో గగనమంతా మార్మోగించారు. చంద్రప్రభ వాహనం ప్రత్యేకతను వివరిస్తూ పండితులు, చంద్రుని వంటి శాంతి, శోభలను ప్రసాదించే స్వామివారి కరుణకు ఈ వాహనం ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. ఈ సేవను దర్శించుకోవడం ద్వారా భక్తులకు శాంతి, ఐశ్వర్యాలు కలుగుతాయని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా దేవస్థాన అధికారులు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాట్లు చేశారు



## శ్రీరామ దీక్షకు శ్రీకారం వైశాఖ పుష్యమి పట్టాభిషేకంతో ముగింపు

- శ్రీరామ నామస్మరణతో దీక్ష కాలం ఆరంభం...
- పవిత్ర శ్రీరామ దీక్ష ప్రారంభం భక్తులకు విస్తృత ఏర్పాట్లు..




**భద్రాచలం, మార్చి 27. ( మన వార్త ప్రతినిధి ).** భక్తి, ఆధ్యాత్మికతకు ప్రతీకగా నిలిచే శ్రీరామ దీక్ష కార్యక్రమం చైత్ర మాసంలోని పునర్వసు నక్షత్రం నాడు వైభవంగా ప్రారంభమై, వైశాఖ మాసంలోని పునర్వసు వరకు కొనసాగనున్నది. ఈ పవిత్ర దీక్ష కాలం భక్తులకు అత్యంత శుభప్రదమైనదిగా భావించబడుతుంది. అనంతరం వైశాఖ పుష్యమి నక్షత్రం నాడు శ్రీ స్వామి వారి పట్టాభిషేక మహోత్సవంతో దీక్ష కార్యక్రమం ముగుస్తుంది. ఈ దీక్ష కాలంలో శ్రీరామ నామస్మరణ, ఉపవాస దీక్షలు, ప్రత్యేక పూజలు నిర్వహించడం ద్వారా భక్తులు ఆధ్యాత్మిక శ్రేయస్సును పొందుతారని పండితులు పేర్కొంటున్నారు. దేశం నలుమూలల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో విచ్చేసి ఈ దీక్షలో పాల్గొనడం ఆనవాయితీగా కొనసాగుతోంది. దీక్షలో పాల్గొనే భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా దేవస్థాన అధికారులు విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేపట్టారు. త్రాగునీరు, అన్నప్రసాద వితరణ, ఇతర సదుపాయాలు వంటి అన్ని మౌలిక సదుపాయాలను సమకూర్చినట్లు తెలిపారు. ఆలయ పరిసరాల్లో పరిశుభ్రత, భద్రతపై ప్రత్యేక దృష్టి సారించినట్లు వెల్లడించారు. అలాగే, దీక్ష కాలమంతా వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాలు, హోమాలు, పూజలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడతాయని అధికారులు తెలిపారు. భక్తులు శ్రద్ధతో దీక్షను ఆచరించి శ్రీరాముని అనుగ్రహం పొందాలని కోరారు.

## భారీ నష్టాలతో ముగిసిన స్టాక్ మార్కెట్లులి




**ముంబై,** దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం భారీ నష్టాల్లో ముగిశాయి. రెండు రోజుల వరుస లాభాలకు బ్రేక్ పడుతూ కీలక సూచీలు ఒక్కసారిగా కుప్పకూలాయి. మధ్యప్రాచ్యంలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులు పెట్టుబడిదారుల సెంటిమెంట్‌పై ప్రతికూల ప్రభావం చూపాయి. ప్రధాన సూచీ సెన్సెక్స్ 1,690.25 పాయింట్లు పడిపోయి 73,583.22 వద్ద ముగిసింది. అదే సమయంలో నిఫ్టీ 486.85 పాయింట్లు క్షీణించి 22,819.60 వద్ద స్థిరపడింది. అమెరికా, ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య కొనసాగుతున్న ఉద్రిక్తతల నేపథ్యంలో పెట్టుబడిదారులు భారీగా అమ్మకాలకు దిగడం వల్ల ఈ పతనం నమోదైంది. సెన్సెక్స్‌లోని 30 షేర్లలో రిలయన్స్ ఇండస్ట్రీస్ అత్యధికంగా 4.55 శాతం నష్టపోయింది. అలాగే బజాజ్ ఫైనాన్స్, ఇండిగో, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ షేర్లు కూడా గణనీయంగా పతనమయ్యాయి. అయితే టీసీఎస్, భారతి ఎయిర్‌టెల్, పవర్ గ్రిడ్ షేర్లు లాభాల్లో ముగియడం కొంత ఊరటనిచ్చింది. రంగాల వారీగా చూస్తే ఐటీ మినహా అన్ని సూచీలు నష్టాల్లోనే ముగిశాయి. ముఖ్యంగా పీఎస్‌యూ బ్యాంకులు, రియాల్టీ, ఆటో రంగాల్లో అమ్మకాల ఒత్తిడి అధికంగా కనిపించింది. బ్రాడర్ మార్కెట్లలో కూడా ఇదే ధోరణి కొనసాగింది. మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు కూడా గణనీయంగా పడిపోయాయి. ప్రస్తుత మార్కెట్ పరిస్థితులు అనిశ్చితంగా ఉన్న నేపథ్యంలో, సూచీలు పెరిగినప్పుడు జాగ్రత్తగా వ్యవహరించాలని నిపుణులు సూచిస్తున్నారు. నిఫ్టీ 23,500 స్థాయికి చేరినప్పుడు అమ్మకాల ఒత్తిడి రావచ్చని, ఒకవేళ 22,800 స్థాయిని కోల్పోతే మార్కెట్ మరింత బలహీనపడే అవకాశం ఉందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## ఏప్రిల్ 1 నుంచి కీలక మార్పులు...




**న్యూఢిల్లీ,** కొత్త ఆర్థిక సంవత్సరం ప్రారంభం కావడానికి కేవలం కొన్ని రోజులు మాత్రమే మిగిలి ఉన్న నేపథ్యంలో, ఏప్రిల్ 1 నుంచి దేశవ్యాప్తంగా పలు కీలక మార్పులు అమల్లోకి రానున్నాయి. ఈ మార్పులు ఆదాయపు పన్ను నుంచి బ్యాంకింగ్, ఇంధన ధరలు, రైల్వే నిబంధనలు వరకు విస్తరించి, సామాన్యుడి దైనందిన జీవితంపై నేరుగా ప్రభావం చూపనున్నాయి. ఇంధన రంగంలో కూడా మార్పులు చోటుచేసుకునే అవకాశం ఉంది. పశ్చిమాసియాలో ఉద్రిక్తతల కారణంగా అంతర్జాతీయ చమురు ధరలు పెరుగుతుండటంతో ఎల్‌పీజీ, సీఎన్‌జీ, పీఎన్‌జీ, ఏటీఎఫ్ ధరలు పెరగొచ్చని అంచనాలు వ్యక్తమవుతున్నాయి. దీని ప్రభావం రవాణా ఖర్చులు, విమాన టికెట్లపై పడే అవకాశం ఉంది. రైల్వే ప్రయాణికులకు కొంత ఊరటనిచ్చే విధంగా నిబంధనల్లో మార్పులు చేశారు. ఇప్పటివరకు రైలు బయల్దేరే ముందు 4 గంటల వరకు మాత్రమే టికెట్ రద్దు చేసుకునే అవకాశం ఉండగా, ఇకపై ఈ గడువు 8 గంటలకు పెంచారు. అలాగే 8 నుంచి 24 గంటల మధ్య టికెట్ రద్దు చేస్తే 50 శాతం రిఫండ్ పొందే అవకాశం కల్పించారు. బ్యాంకింగ్ రంగంలో కూడా పలు మార్పులు అమల్లోకి రానున్నాయి. కొన్ని బ్యాంకులు ఉచిత ఏటీఎం లావాదేవీల పరిమితులను సవరించగా, అదనపు లావాదేవీలపై చార్జీలను పెంచాయి. ముఖ్యంగా యూపీఐ ద్వారా ఏటీఎం విత్‌డ్రాయల్స్‌ను కూడా ఉచిత లావాదేవీలలో భాగంగా పరిగణించనున్నారు. అలాగే కొందరు బ్యాంకులు రోజువారీ నగదు ఉపసంహరణ పరిమితులను మార్చడం గమనించాల్సిన అంశం. మొత్తంగా చూసుకుంటే, ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి రానున్న ఈ మార్పులు సామాన్యుల ఖర్చులపై ప్రభావం చూపే అవకాశం ఉంది. కొన్నింటి ద్వారా ఊరట లభించనుండగా, మరికొన్నింటి వల్ల అదనపు భారం పడే పరిస్థితి కనిపిస్తోంది.

## ఇండక్షన్ స్టౌవ్ వాడుతున్నారా ఇలా చేస్తే కరెంట్ బిల్లు భారీగా తగ్గుతుంది!



**హైదరాబాద్** గ్యాస్ సిలిండర్ ధరలు పెరుగుతున్న నేపథ్యంలో చాలా మంది ఇప్పుడు ఇండక్షన్ స్టౌవ్ వైపు మొగ్గు చూపుతున్నారు. అయితే ఇండక్షన్ వాడితే కరెంట్ బిల్లు ఎక్కువ వస్తుందనే భయం చాలా మందిలో ఉంది. కానీ కొన్ని సులభమైన చిట్కాలు పాటిస్తే విద్యుత్‌ను ఆదా చేయడమే కాకుండా వంటను మరింత సులభంగా చేసుకోవచ్చు. ఇండక్షన్ స్టౌవ్ ఉపయోగంలో ముఖ్యమైన విషయం పాత్రల ఎంపిక. ఎప్పుడూ ఫ్లాట్ బాటమ్ ఉన్న, ఇండక్షన్‌కు అనుకూలమైన పాత్రలనే వాడాలి. వంకరగా లేదా పలుచగా ఉన్న పాత్రలు వేడిని సరిగ్గా గ్రహించకపోవడంతో ఎక్కువ కరెంట్ ఖర్చవుతుంది. మందపాటి అడుగు భాగం ఉన్న పాత్రలు త్వరగా వేడి అయ్యి వంట సమయాన్ని తగ్గిస్తాయి. ఇంకా పవర్ సెట్టింగ్స్‌ను సరిగ్గా ఉపయోగించడం చాలా అవసరం. ప్రతి వంటకానికి వేర్వేరు మోడ్‌లు ఉంటాయి. పాలు కాగబెట్టడానికి 'మిల్క్' మోడ్, కూరలు వేయించేటప్పుడు మొదట హై పవర్, తర్వాత లో పవర్ వాడితే కరెంట్ వృథా తగ్గుతుంది. వంట చేసేటప్పుడు పాత్రపై మూత పెట్టడం కూడా మంచి అలవాటు. ఇలా చేస్తే ఆవిరి లోపలే ఉండి ఆహారం త్వరగా ఉడుకుతుంది. ఫలితంగా సమయం తగ్గి విద్యుత్ ఆదా అవుతుంది. ఇంకో స్మార్ట్ ట్రిక్ ఏమిటంటే, వంట పూర్తవ్వడానికి రెండు నిమిషాల ముందు స్టౌవ్ ఆఫ్ చేయడం. ఎందుకంటే ఇండక్షన్ ప్లేట్‌లో మిగిలే వేడి కొంతసేపు ఉంటుంది. ఆ వేడితోనే వంట పూర్తవుతుంది. ఇది చిన్న చిట్కా అయినా మంచి సేవింగ్ ఇస్తుంది. అలాగే స్టౌవ్ ఆన్ చేసే ముందు వంటకు కావాల్సిన పదార్థాలన్నీ సిద్ధం చేసుకోవాలి. మధ్యలో కూరగాయలు కోయడం, పదార్థాలు వెతకడం వల్ల సమయం వృథా అవుతుంది. దీని వల్ల కరెంట్ వినియోగం పెరుగుతుంది. చివరిగా, పాత్ర అడుగు భాగం పూర్తిగా పొడిగా ఉందో లేదో చూసుకోవాలి. తడి ఉంటే వేడి సరైన విధంగా ప్రసరించదు. అంతేకాకుండా స్టౌవ్ కూడా దెబ్బతినే అవకాశం ఉంది ఈ చిన్న చిన్న చిట్కాలను పాటిస్తే ఇండక్షన్ స్టౌవ్ వాడకం మీకు ఖర్చు తగ్గించేలా, సౌకర్యవంతంగా మారుతుంది. గ్యాస్‌పై ఆధారపడకుండా స్మార్ట్‌గా వంట చేసుకోవచ్చు.

## స్వల్పంగా పెరిగిన పసిడి ధర...



**హైదరాబాద్,** అంతర్జాతీయ అనిశ్చితుల ప్రభావంతో దేశవ్యాప్తంగా బంగారం, వెండి ధరల్లో హెచ్చుతగ్గులు కొనసాగుతున్నాయి. నేడు బంగారం ధర స్వల్పంగా పెరగగా, వెండి ధర మాత్రం గణనీయంగా తగ్గడం గమనార్హం. ఈ రోజు ఉదయం మార్కెట్ పరిస్థితుల ప్రకారం, హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర సుమారు రూ.160 పెరిగి రూ.1,44,710కు చేరుకుంది. అలాగే 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర కూడా పెరిగి రూ.1,32,650 వద్ద కొనసాగుతోంది. అయితే వెండి ధరలో భారీ మార్పు కనిపించింది. కిలో వెండి ధర ఏకంగా రూ.15,000 వరకు పడిపోయి రూ.2.45 లక్షలకు చేరింది. ఇది ఇటీవల కాలంలో గమనించదగ్గ పతనంగా భావిస్తున్నారు. ఇతర ప్రధాన నగరాల్లో ధరలు పరిశీలిస్తే, చెన్నైలో 24 క్యారెట్ల బంగారం రూ.1,46,510గా ఉండగా, న్యూఢిల్లీలో రూ.1,44,860గా ఉంది. ముంబై, కోల్‌కతా, బెంగళూరు నగరాల్లో రూ.1,44,710 వద్ద కొనసాగుతోంది. 22 క్యారెట్ల బంగారం ధర చెన్నైలో రూ.1,34,300గా, న్యూఢిల్లీలో రూ.1,32,800గా నమోదైంది. అంతర్జాతీయ మార్కెట్‌లో కూడా ధరలు స్థిరంగా లేవు. ప్రస్తుతం ఔన్స్ బంగారం ధర సుమారు 4,444 డాలర్ల వద్ద, వెండి ధర 69 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం, పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు, డాలర్ బలం, గ్లోబల్ మార్కెట్ పరిస్థితులు బంగారం ధరలపై ప్రభావం చూపుతున్నాయి. అదే సమయంలో వెండి డిమాండ్ తగ్గడం వల్ల ధరలు పడిపోయినట్లు భావిస్తున్నారు.

## నెట్టింట సాయి పల్లవి పెళ్లి రూమర్స్
# క్లారిటీ ఇచ్చిన లేడీ పవర్ స్టార్



**హైదరాబాద్,** సహజ నటనతో దక్షిణాది సినీ పరిశ్రమలో ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న సాయి పల్లవి మరోసారి వార్తల్లో నిలిచారు. ఇటీవలి కాలంలో ఆమె పెళ్లిపై వస్తున్న రూమర్స్ సోషల్ మీడియాలో వైరల్ అవుతుండగా, వాటికి ఆమె స్వయంగా క్లారిటీ ఇవ్వడం చర్చనీయాంశంగా మారింది. డ్యాన్స్ షోల ద్వారా తన ప్రయాణాన్ని ప్రారంభించిన సాయి పల్లవి, చదువును కూడా సమానంగా ప్రాధాన్యంగా తీసుకుని మెడికల్ డిగ్రీ పూర్తి చేసింది. ఆ తర్వాత సినిమాల్లోకి అడుగుపెట్టి తన సహజమైన నటనతో ప్రేక్షకులను ఆకట్టుకుంది. ముఖ్యంగా ప్రేమమ్ సినిమాలో 'మలర్ టీచర్' పాత్రతో ఆమె ఒక్కసారిగా స్టార్‌గా మారింది. ఆ పాత్రలో ఆమె చూపించిన భావ వ్యక్తీకరణ, నాట్యం, సహజ నటన ప్రేక్షకుల మనసుల్లో చెరగని ముద్ర వేసింది. ఆ తరువాత ఫిదా సినిమా ద్వారా తెలుగు ప్రేక్షకులకు మరింత దగ్గరైంది. తెలంగాణ యాసలో మాట్లాడిన తీరు, భానుమతి పాత్రలో చూపించిన ఎనర్జీ యువతను ఆకట్టుకుంది. దీంతో ఆమెకు 'లేడీ పవర్ స్టార్' అనే ప్రత్యేక గుర్తింపు వచ్చింది. ఆ తర్వాత ఆమె చేసిన ప్రతి సినిమా కూడా కంటెంట్ పరంగా బలంగా ఉండటంతో పాటు, ఆమె పాత్రలకు మంచి ప్రాధాన్యం ఉండడం విశేషం. ప్రస్తుతం సాయి పల్లవి కెరీర్ పీక్‌లో కొనసాగుతోంది. బాలీవుడ్‌లో జునైద్ ఖాన్తో కలిసి ఓ సినిమాతో ఎంట్రీ ఇస్తుండగా, ప్రతిష్టాత్మక రామాయణంలో సీత పాత్రలో నటించడం అభిమానుల్లో ఆసక్తిని పెంచుతోంది. అదేవిధంగా తమిళంలో ధనుష్ సరసన కూడా ఓ భారీ ప్రాజెక్ట్‌లో నటిస్తూ బిజీగా ఉంది. ఇలాంటి సమయంలో ఆమె వ్యక్తిగత జీవితానికి సంబంధించిన పెళ్లి వార్తలు నెట్టింట హల్‌చల్ చేస్తున్నాయి. అయితే ఈ రూమర్స్‌పై స్పందించిన సాయి పల్లవి, ఎలాంటి సందేహాలకు తావు లేకుండా తన అభిప్రాయాన్ని స్పష్టంగా వెల్లడించింది. "ప్రస్తుతం నా పూర్తి దృష్టి కెరీర్‌పైనే ఉంది. నేను చేయాలనుకున్న పాత్రలు, సినిమాలు ఇంకా చాలా ఉన్నాయి. పెళ్లి గురించి ఇప్పట్లో ఎలాంటి ఆలోచన లేదు. నేను ప్రస్తుతం సింగిల్‌గానే ఉన్నాను" అని ఆమె చెప్పింది. సోషల్ మీడియాలో ఈ విషయంపై విభిన్న స్పందనలు వ్యక్తమవుతున్నాయి. కొందరు అభిమానులు ఆమె నిర్ణయాన్ని పూర్తిగా సమర్థిస్తూ, కెరీర్‌పై దృష్టి పెట్టడం సరైన నిర్ణయమని అభిప్రాయపడుతున్నారు. మరికొందరు మాత్రం ఆమె పెళ్లి ఎప్పుడు జరుగుతుందో చూడాలని ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఏదేమైనా, తనకిష్టమైన పాత్రలను ఎంచుకుంటూ, కంటెంట్‌కు ప్రాధాన్యం ఇస్తూ ముందుకు సాగుతున్న సాయి పల్లవి ప్రస్తుతం ఇండస్ట్రీలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంది. గ్లామర్‌కు దూరంగా, నటనతోనే అభిమానులను సంపాదించుకున్న అరుదైన నటి ఆమె. పెళ్లి విషయాన్ని పక్కన పెట్టి, తన లక్ష్యాల సాధనలో ముందుకు సాగుతున్న ఆమె నిర్ణయం ఇప్పుడు సినీ పరిశ్రమలో చర్చనీయాంశంగా మారింది.

## శబ్దాల వెనుక దాగి ఉన్న రహస్యం..




**హైదరాబాద్,** టాలీవుడ్‌లో వైవిధ్యమైన పాత్రలతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న ప్రియదర్శి ప్రధాన పాత్రలో తెరకెక్కిన సుయోధన చిత్రం ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ప్రజ్వాలా లైన్ క్రియేషన్స్ బ్యానర్‌పై వైఎస్ మాధవ్ రెడ్డి దర్శకత్వంలో రూపొందిన ఈ సస్పెన్స్ థ్రిల్లర్, శ్రీరామ నవమి సందర్భంగా విడుదలై ఆసక్తిని రేకెత్తిస్తోంది. కథ: ఈ చిత్రంలో వరుణ్ (ప్రియదర్శి) 'ఫోలే' ఆర్టిస్ట్‌గా పనిచేస్తుంటాడు. సినిమాల్లో వినిపించే వివిధ శబ్దాలను సృష్టించడం అతని వృత్తి. అయితే చిన్నప్పటి నుంచి అతనికి 'సుయోధన' అనే ఒక వింత శబ్దం వినిపిస్తూ, కళ్లముందు దుర్యోధనుడి రూపం కనిపిస్తూ భయపెడుతుంటుంది. అతని తండ్రి మద్దులూరి ప్రకాష్ పాత్రలో సాయి కుమార్ నటించారు. గొప్ప నాటక కళాకారుడైన ఆయన, కొడుకి భయాన్ని తగ్గించడానికి దుర్యోధన పాత్రలు వేయడం కూడా మానేసి రాజకీయాల్లోకి వెళ్తాడు. ఇలాంటి పరిస్థితుల్లో వరుణ్ జీవితంలోకి హీరోయిన్ సమిత (ద్రిషిక చందర్) రావడంతో కథ కొత్త మలుపు తిరుగుతుంది. తనకు వినిపించే శబ్దం, కనిపించే రూపం వెనుక ఏదో పెద్ద రహస్యం ఉందని, అది తన ప్రాణాలకు ముప్పుగా మారుతుందని వరుణ్ గ్రహిస్తాడు. తండ్రిపై జరిగిన దాడి, రాజకీయ కోణాలు, 'సుయోధన' అసలు ఎవరు అనే మిస్టరీ చుట్టూ కథ ఆసక్తికరంగా సాగుతుంది. విశ్లేషణ: తెలుగు సినిమాల్లో ఇప్పటివరకు పెద్దగా చూడని 'ఫోలే ఆర్టిస్ట్' కాన్సెప్ట్‌ను దర్శకుడు కొత్తగా ప్రెజెంట్ చేశారు. శబ్దాల సృష్టి, వాటి వెనుక ఉన్న ప్రక్రియను థ్రిల్లింగ్‌గా చూపించడం సినిమా ప్రత్యేకతగా చెప్పుకోవచ్చు. సాంకేతికంగా: థ్రిల్లర్ సినిమాకు ప్రాణం అయిన సౌండ్ డిజైన్ ఈ చిత్రంలో అత్యద్భుతంగా ఉంది. జై క్రిష్ అందించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ ప్రేక్షకుడిని కథలోకి తీసుకెళ్తుంది. అలాగే సత్యదేవ్, బిత్తిరి సత్తి పాత్రలు కథలో కీలకంగా మారాయి. చివరిగా: కేవలం మిస్టరీ కాకుండా, మదర్ సెంటిమెంట్, పొలిటికల్ డ్రామా కలగలిపి దర్శకుడు కథను ఆసక్తికరంగా మలిచాడు. రొటీన్ కథలకు భిన్నంగా, సైకలాజికల్ థ్రిల్లర్‌ను ఇష్టపడే ప్రేక్షకులకు 'సుయోధన' మంచి ఎంపికగా నిలుస్తుంది. కొత్త కాన్సెప్ట్, బలమైన నటన, టెక్నికల్ వాల్యూస్ కలిసొచ్చిన ఈ చిత్రం థ్రిల్లర్ ప్రియులకు ఖచ్చితంగా నచ్చే అవకాశం ఉంది.

## అలాంటి సమయాల్లో నటించలేం అర్ష్‌దీప్ సింగ్ కామెంట్స్..!




**న్యూఢిల్లీ,** టీమిండియా స్టార్ పేసర్ అర్ష్‌దీప్ సింగ్ సోషల్ మీడియా, క్రికెట్‌పై ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. మైదానంలోనూ, బయటా సహజంగా ఉండడమే ముఖ్యమని స్పష్టం చేశాడు. భారత్‌లో క్రికెట్ కేవలం ఆట కాదని, అది ఓ ఎమోషన్‌గా మారిందని అర్ష్‌దీప్ పేర్కొన్నాడు. ఇప్పుడు మ్యాచ్‌లో జరిగే ప్రతి చిన్న క్షణం కూడా సోషల్ మీడియాలో వైరల్ అవుతుండటంతో, ఆటగాళ్లు అభిమానులకు మరింత దగ్గరవుతున్నారని చెప్పాడు. ప్రస్తుతం యువతలో, ముఖ్యంగా ఐపీఎల్ 2026ను ఫాలో అయ్యే వారిలో ఆట మాత్రమే కాకుండా ఆటగాళ్ల వ్యక్తిత్వం, వారి నిజ జీవితంపై కూడా ఆసక్తి పెరిగిందని వివరించాడు. ఈ నేపథ్యంలో తాను కూడా సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటూ, మ్యాచ్‌ల తర్వాత సరదా వీడియోలు షేర్ చేస్తుంటానని తెలిపాడు. తన వీడియోలను అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తారని చెప్పాడు. "మైదానంలో నిజాయితీ చాలా ముఖ్యం. ఒత్తిడి సమయంలో నటించడం సాధ్యం కాదు. వికెట్ తీసుకున్నప్పుడు వచ్చే ఆనందం, కష్టాల్లో వచ్చే బాధ.. ఇవన్నీ సహజంగా వ్యక్తపరచాలి. మైదానం బయట కూడా నేను నా లాగే ఉండాలని అనుకుంటాను" అని అర్ష్‌దీప్ అన్నాడు. సోషల్ మీడియా వేదికలు ఆటగాళ్ల అసలైన స్వభావాన్ని చూపించడానికి మంచి అవకాశమని, అభిమానులతో దగ్గరగా ఉండటం తనకు ఆనందంగా ఉంటుందని తెలిపాడు. మొత్తానికి, క్రికెట్‌లోనే కాదు సోషల్ మీడియాలో కూడా సహజత్వమే ముఖ్యమని అర్ష్‌దీప్ సింగ్ చెప్పిన మాటలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి.

## ఎంఐ కెప్టెన్సీపై కైఫ్ కీలక వ్యాఖ్యలు..!




**ముంబై,** ఐపీఎల్ 2026 ప్రారంభానికి ముందే ముంబై ఇండియన్స్ కెప్టెన్సీపై చర్చలు మళ్లీ వేడెక్కాయి. ఈ నేపథ్యంలో టీమిండియా మాజీ క్రికెటర్ మహ్మద్ కైఫ్ కీలక వ్యాఖ్యలు చేశాడు. ప్రస్తుతం జట్టుకు హార్దిక్ పాండ్య కెప్టెన్‌గా ఉన్న విషయం తెలిసిందే. అయితే గతంలో రోహిత్ శర్మ నుంచి కెప్టెన్సీ మార్పు తర్వాత జట్టు ప్రదర్శన దెబ్బతిన్నదని కైఫ్ గుర్తు చేశాడు. "కెప్టెన్సీ విషయంలో ముంబై ఇండియన్స్ మరోసారి తప్పు చేయదని అనుకుంటున్నా. రోహిత్ నుంచి హార్దిక్‌కు బాధ్యతలు అప్పగించిన తర్వాత జట్టు ప్రదర్శన పడిపోయింది. ఇప్పుడు హార్దిక్ క్రమంగా ఫామ్‌లోకి వస్తున్నాడు" అని కైఫ్ అన్నాడు. ఇక సూర్యకుమార్ యాదవ్ కూడా కెప్టెన్సీకి మంచి ఆప్షన్ అని పేర్కొన్నాడు. అయితే గతంలో రోహిత్ శర్మకు జరిగిన పరిస్థితి మళ్లీ హార్దిక్ పాండ్యకు జరగకూడదని సూచించాడు. మొత్తానికి, కెప్టెన్సీ మార్పుల విషయంలో జట్టు జాగ్రత్తగా వ్యవహరించాలని కైఫ్ అభిప్రాయపడ్డాడు. ఐపీఎల్ 2026లో ముంబై ఇండియన్స్ ప్రదర్శన ఎలా ఉంటుందో అనే ఆసక్తి అభిమానుల్లో నెలకొంది.

Edited, Published & Owned by **BHUPATHI SANTHOSH.** Printed at PARAHUSHAR PRINTING PUBLICATIONS, H. NO. 1-6-27/2,SRI NAGAR COLONY, MAHABUBABAD, WARANGAL, TELANGANA-506101.Published at Jammikunta, karimnagar,Telangana-505122. EDITOR: BHUPATHI SANTHOSH. Cell: 9247819181 | **RNI No: TGTEL/25/A1882,**Email:Mana vaartha tg. Daily@gmail.com